# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 116 మంగళవారం 20 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## 175 స్థానాల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేయాలి

### చంద్రబాబు నాయుడు

**ప్రజా తపన ,విజయనగరం**




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మహానాడులో ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టో "భవిష్యత్కు గ్యారెంటీ"పై బస్సు యాత్ర, ప్రచార కార్యక్రమాలపై ప్రధానంగా చర్చ జరిగింది.

ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మనస్సాక్షి లేని సైకో జగన్ రెడ్డి నాలుగేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. ఇంతటి అవినీతి, నేరస్థుల పాలన నా రాజకీయ జీవితంలో చూడలేదు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్లాం. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నాయకులుగా మన బాధ్యత అని అన్నారు.

పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ కార్యకర్త ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటున్నాడు. నేను విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి మిగులు విద్యుత్ సాధిస్తే జగన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతున్నాడు. కరెంటు చార్జీలు పెంచకుండా ఉత్పత్తి ఖర్చు తగ్గించాం. జగన్ రెడ్డి నాలుగేళ్లలో 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచాడు. మార్కెట్లో యూనిట్ రూ. 10 పెట్టి కరెంటు కొంటున్నారు. మీటర్ల నుంచి సోలార్ ప్లాంట్ల వరకూ అంతా

02

## జూలై 12న చంద్రయాన్....

**ప్రజా తపన ,నెల్లూరు :**



ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ల్యాండర్, రోవర్, ఉపగ్రహానికి సంబంధించిన ఫొటోలను ఇస్రో ఇటీవలే విడుల చేసింది. జులై-12న ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి జులై-12న చంద్రయాన్-3 మిషన్ ప్రయోగిస్తారు. జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ జీఎస్ఎల్వీ ఎంకె నుండి చంద్రయాన్-3 మిషన్ ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. భూమిపై కాకుండా మరో ప్రదేశంలో తన వాహనాన్ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యాన్ని పొందడమే ఈ మిషన్ ఉద్దేశం. భారతదేశపు అత్యంత బరువైన రాకెట్ చంద్రయాన్-3. ఇస్రో చేత తయారు చేయబడిన మూడు దశల ప్రయోగ వాహనం ఇది.

02



## రా కొత్త ఛీఫ్ గా సిన్హా

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**

భారత రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) కొత్త చీఫ్‌గా రవి సిన్హా అనే ఐపీఎస్ అధికారి నియమితులు అయ్యారు. ఆయన ఛత్తీస్‌గఢ్ కేడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఎఖూ అధికారి. సిన్హా నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ప్రస్తుత రా చీఫ్ సమంత్ గోయల్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. 1988 బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి అయిన సిన్హా ప్రస్తుతం క్యాబినెట్ సెక్రటేరియట్‌లో ప్రత్యేక కార్యదర్శిగా ఉన్నారు. సిన్హా రా సెక్రటరీగా రెండేళ్ల పాటు పదవీకాలానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపిందని సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుత రా చీఫ్ సమంత్ గోయల్ పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. జూన్ 30న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు రవి సిన్హా రా సంస్థ అధిపతిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. సిన్హా పదవీ కాలం 2 సంవత్సరాలు ఉంటుంది. రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ అనేది భారత గూఢచార సంస్థ. 1962లో జరిగిన

02

## మహేశ్వరం వరకూ మెట్రో

**ప్రజా తపన ,హైదరాబాద్ :**



తెలంగాణకు హరితహారం తొమ్మిదో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నేడు హరితోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు అర్బన్ ఫారెస్ట్ పార్కులో మొక్కను నాటి తొమ్మిదో విడత హరిత హారానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు.గతంలో తాను హరితహారం అంటే నేతలు, అధికారులకు అర్థం కాలేదన్నారు సీఎం కేసీఆర్. హరితహారాన్ని చాలా మంది హస్యాస్పదం చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు అయితే జోకులు వేశారని గుర్తు చేశారు. కానీ హరితహారం ద్వారా రాష్ట్రంలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందని చెప్పుకొచ్చారు. అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్న

02

## 4లక్షల కోట్లకు దగ్గరలో ట్యాక్స్ వసూళ్లు

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (2023 ఏప్రిల్ 1 నుంచి జూన్ 17 వరకు) డైరెక్ట్ టాక్స్ కిట్టీ డబ్బుతో కిటకిటలాడుతోంది. ముందస్తు పన్ను వసూళ్లు బాగా పెరగడంతో ప్రత్యక్ష పన్నుల ఖజానా కళకళలాడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్ 17 వరకు, దేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 11.18 శాతం పెరిగి రూ. 3.80 లక్షల కోట్లకు (రూ. 3,79,760 కోట్లు) చేరాయి. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదివారం ఈ గణాంకాలను ప్రకటించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇదే కాలంలో, ఈ కలెక్షన్స్ రూ. 3,41,568 కోట్లుగా ఉన్నాయిఈ ఫిస్కాల్ ఇయర్‌లో ఇప్పటి వరకు, అడాన్స్ టాక్స్ వసూళ్లు బాగా వచ్చాయి. 2023-24 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జూన్ 17 వరకు, 1,16,776 లక్షల కోట్ల రూపాయల

02

## తమిళనాడులో భారీవర్షాలు

**ప్రజా తపన ,చెన్నై :**



తమిళనాడులో భారీవర్షాలు దంచి కొడుతున్నాయి. చెన్నైతో సహా పొరుగున ఉన్న జిల్లాల్లో రాత్రిపూట భారీ వర్షాలుకురుస్తున్నాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, వెల్లూరు, రాణిపేట జిల్లాలను భారీవర్షాలు ముంచెత్తాయి. చెన్నైలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు విమానాలకు బెంగళూరుకు మళ్లించారు. చెన్నైనుంచి వెళ్లాల్సిన పలు విమానాలను రద్దు చేశారు. భారీ వర్షాల కురుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటించింది. చెన్నైతో సహా ఆరు జిల్లాల్లో పాఠశాలకు సోమవారం సెలవు

02

## అధిక ఉష్ణోగ్రత తో 54 మంది మృతి

**ప్రజా తపన ,లక్నో:**

పెరిగిన అధిక ఉష్ణోగ్రతల మధ్య ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో 3 రోజుల వ్యవధిలో 54 మంది ప్రాణాలు కోల్పోగా.. 400 మంది ఆసుపత్రుల పాలయ్యారు. జూన్ 15న 23 మంది చనిపోగా.. 16న 20 మంది, 17న 11 మంది చనిపోయారు. అయితే ఈ మరణాలకు గల కారణాలపై అధికారులు భిన్న వివరణలు ఇచ్చారు. మొదటగా తూర్పు ఉత్తరపరదేశ్ జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు ఈ మరణాలకు అధిక ఉష్ణోగ్రతలే కారణమై ఉండొచ్చని చెప్పారు. అయితే ఈ మరణాలకు కారణాలు తెలుసుకోవడానికి

02



# 175 స్థానాల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అవినీతే. ధరలు పెరిగి ఆదాయం తగ్గడానికి అసమర్థ ముఖ్యమంత్రే కారణం. దీపం పథకం తో నాడు సిలిండర్లు ఇస్తే నేడు జగన్ వంట గ్యాస్ ధరలు పెంచేశారు. భూముల ధరలు ఇంతలా పతనం కావడానికి జగన్ రెడ్డి కారణం కాదా? రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి దోచుకుతింటున్నారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించి అవినీతికి పాల్పడుతున్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఎవరూ స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులు చేస్తున్నారు. మహిళలు ప్రజా సమస్యలపై మాట్లాడితే వ్యక్తిగత విమర్శలకూ వెనకాడటంలేదని అన్నారు.

మద్యపాన నిషేదం పేరుతో మాయమాటలు చెప్పి జే బ్రాండ్స్ తెచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గుడివాడలో టిడ్కో ఇళ్లు తానే కట్టించానని జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. నివాస యోగ్యమైన ఇళ్లను నేను కట్టిస్తే జగన్ రెడ్డి సెంటు భూమిలో ఇల్లు పేరుతో మోసం చేస్తున్నాడు. గంజాయి పెరిగిపోయిందని ఢిల్లీకి వెళ్లి మనం చెబితే మన కార్యాలయంపై దాడి చేశారు. ప్రతిపక్ష కార్యాలయాలు, అధ్యక్షుడిపై దాడులు చేస్తే భయపడతారని భావించారు.

జగన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా చేసే అర్హత ఉందా? రాష్ట్రంలో ఎక్కడ చూసిన బ్లేడ్ బ్యాచ్, గన్ కల్చర్ చెలరేగిపోతున్నారు. రూ.40వేల కోట్ల ఆస్తులను గన్ చూపించి బెదిరించి లాక్కున్నారు. విశాఖలో వైసీపీ ఎంపీ కుటుంబాన్ని ఇంట్లో గృహ నిర్బంధం చేసి డబ్బులు ఇవ్వమని గంజాయి తాగుతూ హింసించారని ఎంపీ కొడుకు స్వయంగా చెప్పారు. వైజాగ్ లో గంజాయి బ్యాచ్ ఆగడాలు తట్టుకోలేక ఆ ఎంపీ హైదరాబాద్ కు వెళ్లిపోతున్నారంటే జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? జగన్ రెడ్డి చేసిన తప్పుడు విధానాలే ఆయన పాలిట శాపాలుగా మారతాయి. సత్యసాయి జిల్లాలో రూ.12 కోట్ల ఆస్తి బలవంతంగా కబ్జా చేసి రాయించుకుంటే ఎవరూ సాయం చేయక ఆత్మహత్య చేసుకున్నారు. మచిలీపట్నంలో ఆవుల సతీష్ అనే వైకాపా నాయకుడు అమ్మాయికి మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేశాడు. ఊరుకో వైసీపీ సైకో తయారయ్యాడు. అందుకే మనం ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చాం. రాష్ట్రంలో భయంకరమైన సంఘటనలు రాబోతున్నాయని నేను ఏనాడో చెప్పాను. జగన్ రెడ్డి అవినీతిపై ప్రశ్నించిన మీడియాపై అక్రమ కేసులు పెట్టారు.

ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణ సదుపాయం కల్పిస్తాం. రూ.100 సంపాదిస్తే మరో వంద అప్పు చేసి పేదలకు రూ.20 ఇచ్చి రూ.180 దోచేస్తున్నాడు జగన్ రెడ్డి. యువగళం పథకంతో యువతకు నెలకు రూ.3వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం. ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటులో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. అన్నదాతలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఇచ్చి వ్యవసాయానికి అండగా నిలుస్తాం. ప్రతి ఇంటికీ ఉచితంగా మంచినీటిని అందించి, ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటాం. విభజన తర్వాత విద్యుత్ సంక్షోభాన్ని టీడీపీ పరిష్కరించింది. అదే స్ఫూర్తితో అధికారంలోకి వచ్చాక ప్రత్యేక విధానాలు తీసుకొస్తాం. గతంలో పిపిపి మోడల్ లో హైదరాబాద్ అభివృద్ధి చేశాం. ఇప్పుడు పి-4 మోడల్ తో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ వ్యయం తగ్గించాం. కానీ జగన్ రెడ్డి వచ్చాక సోలార్, విండ్ ఒప్పందాలు రద్దు చేశారు. రైతులకు సోలార్, విండ్ విద్యుత్తుపై అవగాహన కల్పించి, మెరుగైన విధానాలు అమలు చేస్తాం. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తేనే పరిశ్రమలు వస్తాయి, ఉద్యోగాలు వస్తాయి. బీసీలకు తొలి నుండి అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయే. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. సాధికారతతో కూడిన సంక్షేమ పథకాలను అమలు చేశాం. దసరా నాటికి టీడీపీ పూర్తి మేనిఫెస్టో విడుదల చేస్తాం. నిర్దిష్టమైన విధానాలతో బీసీలకు ఏం చేయాలో అవి రూపొందిస్తాం. పూర్ టు రిచ్ నినాదంతో.. రాష్ట్రంలో సంపద సృష్టించి పేదలకు పంచుతాం. ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు-పార్టనర్ షిప్ తో రాష్ట్రాభివృద్ధి చేసుకుందాం. ఒకప్పుడు డిజిటల్ కరెన్సీ అంటే హేళన చేశారు. ఇప్పుడు అదే విధానానికి డీబీటీ అని పేరు పెట్టి హడావుడి చేస్తున్నారు. దేశ శత స్వాతంత్రోత్సవాల నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుదాం. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గమైన పాలన చేసిన ముఖ్యమంత్రి చరిత్రలో ఎవరూ లేరు. సమర్థుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఎలా ఉంటుందో చూపిస్తాం. జగన్ రెడ్డి వేసే పన్నుల బాదుడుతో ప్రతి కుటుంబంపై రూ.4లక్షల భారం వేశాడు. ధరల నియంత్రణకు తెలుగుదేశం పార్టీ సమర్థమైన చర్యలు తీసుకుంటుంది. 2014లో ఏపీ లోటు బడ్జెట్ రూ.16వేల కోట్లు.. 2018-19కి రూ.2 వేల కోట్లకు తగ్గించాం. కానీ నేడు జగన్ రెడ్డి అసమర్ధ విధానాలతో రూ.40 వేల కోట్లకు చేర్చారు. సంపద సృష్టించే పోలవరాన్ని నాశనం చేశారు. అమరావతిని అటకెక్కించారు, పరిశ్రమల్ని తరిమేశారు, అభివృద్ధి దూరం చేశారు.

రాష్ట్రం ఉత్తర, దక్షిణ కోరియా దేశాల్లా తయారైంది. దేశంలో నంబర్ 1 డ్రగ్ రాష్ట్రంగా ఏపీ తయారైంది. ప్రభుత్వమే విచ్చలవిడిగా డ్రగ్స్ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజాచైతన్యంతో ఎంతటి నియంతనైనా ఎదుర్కోవచ్చు. అదే చైతన్యంతో జగన్ రెడ్డి ఎదుర్కోవాలి. 175 సీట్లలో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించాలి. కుప్పంలో లక్ష మెజారిటీ గెలుపే లక్ష్యం. ప్రజా చైతన్యంతో ఊహించని ఫలితాలు సాధించవచ్చు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొంతమంది పోటీ వద్దన్నారు. కానీ పోటీ చేసి బంఫర్ ఫలితాలు సాధించాం. పులివెందుల ఎమ్మెల్సీ గెలిచాం. ఎమ్మెల్యే స్థానం కూడా గెలవాలి. పంచుమర్తి అనురాధగారు రెండుసార్లు అవకాశం కోల్పోయారని ఈసారి అవకాశం ఇచ్చాం. ఈ విజయం సాధించకపోతే రాబోయే ఎమ్మెల్సీ స్థానాలకు ఆమెకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని కూడా చెప్పాం. కాఫీ ఖర్చు లేకుండా అనురాధ గారిని గెలిపించారు. అది తెలుగుదేశం పార్టీ సత్తా. అభ్యర్థులకు అద్భుతమైన ఆయుధాలు అందజేస్తున్నాం. ఆ ఆయుధాలతో ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో కౌరవుల వధ చేయాలి. కౌరవ సభను గౌరవ సభగా మార్చాలి. రాష్ట్రం కోసం ఈ యుద్దానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలి.

తండ్రిని చంపి తండ్రి లేని బిడ్డను నాకు క్షమాబిక్ష పెట్టమనే జడ్జిని వేడుకునే క్రూరమైన నేరస్తుడు కరకట్ట కమలహాసన్ జగన్ రెడ్డి. చేతగానివాళ్లే వ్యక్తిగత విమర్శలు చేస్తారు. నా వయసు గురించి మాట్లాడుతున్నారు. నేను చేసే పనిలో 20 శాతం కూడా జగన్ రెడ్డి చేయలేడు. రాత్రి అయితే పబ్జీ ఆడుకునే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. ఆయననేమి ఈ రాష్ట్రాన్ని ఉద్ధరిస్తాడు? పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్రజాసమస్యలపై అధ్యయనం చేసి పార్టీకి రిపోర్టు ఇవ్వాలి. దాన్ని బట్టి పార్టీ మేనిఫెస్టో తయారుచేస్తాం. రాబోయే ఏడు నెలలు చాలా కీలమైనవి. నేతలందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలి. 175 కి 175 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేయాలి. రాష్ట్రం కోసం, రాబోయే తరాల మహత్తర భవిష్యత్తు కోసం మనమందరం పనిచేయాలని పిలుపునిచ్చారు.

# జూలై 12న చంద్రయాన్....

(మొదటిపేజీ తరువాయి)

చంద్రయాన్-3లో స్వదేశీ ల్యాండర్ మాడ్యూల్ , ప్రొపల్షన్ మాడ్యూల్ తో పాటు రోవర్ ఉంటాయి. ఇది గ్రహాంతర మిషన్ లకు అవసరమైన కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేస్తుంది. ల్యాండర్ మాడ్యూల్ కు నిర్ణీత ప్రదేశంలో రోవర్ ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యం ఉంటుంది. చంద్రుని మీద ప్రయోగానికి సన్నద్ధం చేసే హాట్ టెస్ట్, కోల్డ్ టెస్టులు ఇప్పటికే పూర్తి అయ్యాయని ఇస్రో ప్రకటించింది. ప్రయోగ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చంద్రయాన్-3లో హార్డ్‌వేర్, స్ట్రక్చర్, కంప్యూటర్లు, సాఫ్ట్‌వేర్, సెన్సార్లలో మార్పులు చేశారు. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి కోసం పెద్ద సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశారు. అదనపు సెన్సార్ కూడా జోడించారు. దీని వేగాన్ని కొలవడానికి లేజర్ డాప్లర్ వెలాసిటీమీటర్ ను కూడా అమర్చారు. చంద్రయాన్ 3 ద్వారా చంద్రుని ఉపరితలంపై ప్లాస్మా, పర్యావరణం, థర్మో ఫిజికల్ లక్షణాలు, భూకంప అవకాశాలను అధ్యయనం చేసేందుకు అవసరమైన సైంటిఫిక్ పరికరాల్ని పంపిస్తున్నారు. చంద్రయాన్ -1 ను 2008 అక్టోబర్ 22 న పిఎస్ఎల్వి-చీఒ రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఈ యాత్రలో ఇంపాక్టర్ ప్రయోగించారు. చంద్రుడిపై నీరు ఉందని ఈ ఇంపాక్టర్ కనుక్కుంది. అప్పటికి భారత్ తరపున ఇదే పెద్ద విజయం. దీనితో పాటు, చంద్రుని మ్యాపింగ్, వాతావరణ ప్రొఫైలింగ్ వంటి ఇతర పనులను కూడా చంద్రయాన్ -1 చేసింది. 2019 జులైలో చంద్రయాన్-2 ప్రయోగించారు. 2019 జూలై 15 న ఈ ప్రయోగం చేయాలని అనుకున్నా, సాంకేతిక కారణాల వలన ప్రయోగానికి 56 నిముషాల ముందు రద్దు చేసారు. క్రయోజనిక్ దశలో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని సరిచేసిన తరువాత, 2019 జూలై 22 న మధ్యాహ్నం 2:43 గంటలకు చంద్రయాన్-2 ను జిఎస్-ఎల్వి ఓఐ3 ఓ1 వాహనం ద్వారా ప్రయోగించి భూకక్ష్యలో ప్రవేశపెట్టారు. భూ కక్ష్యనుంచి విజయవంతంగా చంద్రుని కక్ష్యలోకి ఈ మిషన్ ని ప్రవేశ పెట్టారు. చంద్రుని కక్ష్యలో చేరాక, ప్లాన్ ప్రకారమే ఆర్బిటరు, ల్యాండరు విడిపోయాయి. ఆ తరువాత ల్యాండరు ఆ కక్ష్య నుండి రెండు అంచెలలో దిగువ కక్ష్య లోకి దిగి, అక్కడి నుండి చంద్రుడి ఉపరితలం పైకి ప్రయాణం సాగించింది. ల్యాండర్ చంద్రుడి ఉపరితలానికి 2.1 కి.మీ. ఎత్తులో ఉండగా, దానికి భూమితో సంబంధాలు తెగిపోయాయి. చంద్రయాన్ 2లో భాగమైన విక్రమ్ ల్యాండర్.. చంద్రుడిపై అడుగు పెట్టడంలో విఫలమైంది. ఆ తరువాత అది క్రాష్ ల్యాండ్ అయింది. ఉత్తర ధృవం వైపు నేలకూలిందని ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్-3 పై ఇస్రో భారీ అంచనాలు పెట్టుకుంది. చంద్రయాన్-2 వైఫల్యాలను అదిగమించి దీన్ని సక్సెస్ చేయాలని నిర్ణయించారు ఇస్రో అధికారులు. దానికి తగ్గట్టే ఏర్పాట్లు చేస్తున్నారు. జులై-12న చంద్రయాన్-3 ప్రయోగం మొదలవుతుంది. అయితే చంద్రయాన్ మిషన్ చంద్రుడిపై సేఫ్ ల్యాండ్ అయినప్పుడే ఇది సక్సెస్ అయినట్టు లెక్క. చంద్రయాన్ కి సంబంధించి తాజా ఫోటోలను ఇస్రో విడుదల చేయడంతో ఈ ప్రాజెక్ట్ పై మరింత్ ఆసక్తి పెరిగింది.

# రా కొత్త ఛీఫ్ గా సిన్హా

(మొదటిపేజీ తరువాయి)

భారత-చైనా యుద్ధం, 1965లో జరిగిన భారత-పాకిస్థాన్ యుద్ధం తరువాత విదేశాలపై గట్టి నిఘా ఉంచేందుకు ఒక సంస్థ అవసరం ఏర్పడింది. 1968 సెప్టెంబర్ లో రా ను ఇంటలిజెన్స్ బ్యూరో నుంచి వేరుచేసి ఒక సంస్థగా ఏర్పాటు చేశారు. ఇంటెలిజన్స్ బ్యూరో అప్పటికి భారత దేశం లోపల వెలుపల నిఘా కార్యక్రమాలు పర్యవేక్షించేది. ఇంటలిజెన్స్ బ్యూరోని బ్రిటీష్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సంజీవి పిళ్ళై డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకొన్న తరువాత అనుభవజ్ఞులైన గూఢచారుల కొరత బాగా కనబడింది. 1962 భారత - చైనా,1965 భారత - పాకిస్తాన్ యుద్ధాలలో ఇంటలిజెన్స్ బ్యూరో వైఫల్యం బాగా కనబడింది. 1966 తరువాత ప్రత్యేక విదేశీ నిఘా సంస్థ ప్రారంభానికి గట్టి చర్యలు తీసుకున్నారు. 1968 లో ఇందిరా గాంధీ హయాంలో ఇటువంటి సంస్థ అవసరం బాగా వచ్చింది. ఆర్.ఎన్. కావ్ అనే వ్యక్తి అప్పటికి ఇంటలిజెన్స్ బ్యూరో డిప్యూటి డైరెక్టర్ గా ఉన్నారు. అతను ఇటువంటి సంస్థకు గల వివరాలతో గల బ్లూప్రింట్ ను ప్రధానికి ఇచ్చాడు. అప్పుడు 'రా' ఏర్పడి, అతనే 'రా' కు చీఫ్ గా నియమితులు అయ్యారు.రా కు ప్రత్యేకంగా విదేశాలపై నిఘా పెట్టే బాధ్యతను అప్పజెప్పారు. జాయింట్ ఇంటలిజెన్స్ సంస్థ - రా, ఇంటలిజెన్స్ బ్యూరో, రక్షణ ఇంటలిజెన్స్ సంస్థల మధ్య సంబంధాలను పర్యవేక్షిస్తుంటుంది. కానీ జాతీయ రక్షణ సంస్థ ఏర్పాటు తరువాత జాయింట్ ఇంటలిజెన్స్ సంస్థ దానిలో విలీనం అయ్యింది. రా ఒక ప్రత్యేకమైన హోదా ఉన్న సంస్థ. అది ఏజెన్సీ కాదు ఒక "వింగ్". కేంద్ర కేబినెట్ లో ఒక భాగం. రా పార్లమెంటుకు సమాధానం చెప్పనవసరం లేదు. సమాచార హక్కు శాసనం నుంచి దానికి మినహాయింపు ఉంది.ప్రస్తుతం రా గూఢచారులు ప్రతీ పెద్ద ఎంబసీ, హైకమిషన్ లోనూ ఉన్నారు. ఇప్పటికి రాకు సుమారు 10 వేల మంది గూఢచారులు కేవలం పాకిస్తాన్ లోనే ఉన్నారు. రాకు ఆర్క్-వైమానికనిఘా వ్యవస్థ కూడా ఉంది. ఈ వ్యవస్థలో అత్యాధునిక విమానాలను హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నారు

# మహేశ్వరం వరకూ మెట్రో

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తామని.. అందులో ఎలాంటి డౌట్ లేదన్నారు. మహేశ్వరంలో మెడికల్ కాలేజీ మంజూరు చేస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా శంషాబాద్ నుంచి మహేశ్వరం వరకు మెట్రోను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం కేసీఆర్ వివరించారు. బీహెచ్ఈఎల్ నుంచి మహేశ్వరం, కందుకూరు వరకు మెట్రోపై చర్చలు జరుగుతున్నాయన్నారు. అలాగే తుమ్ములూరులో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామని... కమ్యూనిటీ హాల్ కు కోటి రూపాయలు మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, రాచకొండ సీపీ చౌహాన్, ప్రభుత్వ ఉన్నత అధికారుల పాల్గొన్నారు. అంతకుముందు సఫారీ వాహనంలో పార్కులో కలియతిరిగిన సీఎం కేసీఆర్.. ఫొటో ఎగ్జిబిన్ ను, అటవీ అధికారుల సామగ్రిని తిలకించారు. అనంతరం బీటీఆర్ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడనున్నారు. తెలంగాణకు హరితహారం తొమ్మిదో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 19.29 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హరిత తెలంగాణ సాధనే లక్ష్యంగా 2015లో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. 230 కోట్ల మొక్కలు నాటే లక్ష్యంతో.. ఈ కార్యక్రమం చేపట్టారు. మే 2023 నాటికి 273.33 కోట్ల మొక్కలు నాటారు. తెలంగాణ గ్రీన్ కవర్ 7.7 శాతం పెరిగిందని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ధృవీకరించింది. సీఎం కేసీఆర్ సర్కారు ఎనిమిదేళ్లలో నాటిన 273.33 కోట్ల మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్ తో పాటు ఆహ్లాదాన్ని పెంచుతున్నాయని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచిందన్నారు. ప్రభుత్వం హరితహారం కార్యక్రమం కోసం రూ.10,822 ఖర్చు చేసిందన్నారు. మంత్రి కేటీఆర్ కూడా హరితోత్సవంపై స్పందించారు. ప్రపంచ చరిత్రలోనే ఇది మూడో అతిపెద్ద మానవ ప్రయత్నం అని ట్విట్టర్ వేదికగా చెప్పుకొచ్చారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు గ్రామంలో హరితహారం 9వ విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. మొక్కను నాటి హరిత హారాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా 2013 నుంచి 2023 వరకు273.33 కోట్ల మొక్కలు నాటారు. హరితహారం నిర్వహణ కోసం ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10,822 కోట్లు ఖర్చు చేసింది. 13,657 ఎకరాల విస్తీర్ణంలో 19,472 పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఇక 6,298 ఎకరాల విస్తీర్ణంలో 2,011 బృహత్ ప్రకృతి వనాలు, 1,00,691 కిలోమీటర్ల మేర రాష్ట్రం అంతటా రహదారి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# తమిళనాడులో భారీవర్షాలు

(మొదటిపేజీ తరువాయి)



ప్రకటించింది. మరోవైపు సోమవారం తమిళనాడులోని పలు ప్రాంతాల్లో తుఫాను ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.సోమవారం ఉదయం నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. నిన్న రాత్రి చెన్నై అంతటా విస్తారంగా భారీ వర్షాలు నమోదయ్యాయి. మీనంబాక్కం ప్రాంతంలో గడిచిన 24 గంటల్లో 137.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. సోమవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున చెన్నై సహా ఆరు జిల్లాల్లో పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది.. చెన్నైతో సహా పొరుగున ఉన్న జిల్లాల్లో రాత్రిపూట భారీ వర్షాలుకురుస్తున్నాయి. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, వెల్లూరు, రాణిపేట జిల్లాలను భారీవర్షాలు ముంచెత్తాయి. చెన్నైలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు విమానాలకు బెంగళూరుకు మళ్లించారు. చెన్నైనుంచి వెళ్లాల్సిన పలు విమానాలను రద్దు చేశారు.భారీ వర్షాల కురుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటించింది. చెన్నైతో సహా ఆరు జిల్లాల్లో పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించింది.

మరోవైపు సోమవారం తమిళనాడులోని పలు ప్రాంతాల్లో తుఫాను ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.సోమవారం ఉదయం నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. నిన్న రాత్రి చెన్నై అంతటా విస్తారంగా భారీ వర్షాలు నమోదయ్యాయి. మీనంబాక్కం ప్రాంతంలో గడిచిన 24 గంటల్లో 137.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. సోమవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున చెన్నై సహా ఆరు జిల్లాల్లో పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

# అధిక ఉష్ణోగ్రత తో 54 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ఇన్‌చార్జ్, లక్నోకు చెందిన సీనియర్ ప్రభుత్వ వైద్యుడు ఏకే సింగ్.. మరణాలకు అధిక ఉష్ణోగ్రతలే కారణమనే విషయాన్ని తోసిపుచ్చారు.

ఏకే సింగ్ మాట్లాడుతూ " ప్రాథమికంగా ఇవి అధిక ఉష్ణోగ్రతల వల్ల సంభవించిన మరణాలుగా కనిపించడం లేదు. ఎందుకంటే ఇలాంటి పరిస్థితులే బల్లియా సమీప జిల్లాలోనూ ఉన్నాయి. కానీ అక్కడ ఇలాంటి మరణాలు నమోదు కాలేదు. చనిపోయిన వారిలో ఎక్కువ మందికి మొదట ఛాతిలో నొప్పి వచ్చింది. కానీ అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రభావితమైన వారిలో ఛాతిలో నొప్పి రావడం మొదటి లక్షణం కాదు. అయితే ఈ మరణాలు నీటి వల్ల ఏమైనా సంభవించాయా లేదా ఇంకేమైనా కారణం ఉందా అనేది తేలడానికి దర్యాప్తు చేస్తాం. వాతావరణ విభాగం కూడా నీటి నమూనాలను తనిఖీ చేయడానికి వస్తోంది" అని ఆయన చెప్పారు.అంతకుముందు రోజు బల్లియా చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ ర్యాంక్ వైద్యుడు చాలా మరణాలు వడదెబ్బ కారణంగానే సంభవించాయని ప్రకటించాడు. దీంతో ఆ ప్రకటన వైరల్‌గా మారింది. అయితే సరైన సమాచారం లేకుండా అధిక ఉష్ణోగ్రతల వల్ల సంభవించే మరణాలపై నిర్లక్ష్యంగా ప్రకటన చేసినందుకు సదరు వైద్యుడిని విధుల నుంచి తొలగించినట్లు యూపీ ఆరోగ్య మంత్రి బ్రజేష్ పాఠక్ తెలిపారు. అంతేకాకుండా బల్లియాలో జరిగిన ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, అక్కడి పరిస్థితిని తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని బ్రజేష్ పాఠక్ చెప్పారు.అయితే ఈ మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ఉత్తర ప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు, సమాజ్‌వాద్ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అధిక ఉష్ణోగ్రతల గురించి ప్రభుత్వం ముందుగానే ప్రజలను హెచ్చరించాలి. గత 6 సంవత్సరాల్లో యూపీలో ఒక ప్రభుత్వ ఆసుపత్రి కూడా నిర్మించలేదు. చనిపోయిన వారిలో ఎక్కువ మంది పేద రైతులే ఉన్నారు. ఎందుకంటే వారికి సరైన సమయంలో ఆహారం, మందులు, వైద్యం అందలేదు." అని అఖిలేష్ యాదవ్ అన్నారు.

ప్రస్తుతం బల్లియా జిల్లాలో రోగుల తాకిడి ఎక్కువగా ఉండడంతో అందరికీ స్ట్రెచర్లు కూడా దొరకడం లేదు. చాలా మంది అటెండర్లు రోగులను తమ భుజాలపై మోసుకుంటూ అత్యవసర వార్డులకు తీసుకెళ్తున్నారు.

# ఏపీలో డిజిటల్ స్కూల్స్

## బ్లాక్ బోర్డు స్థానంలో ఐఎప్పీలు

**విజయవాడ :**
ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. నాడు – నేడు ఫలితంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. దీంతో సర్కార్ బడుల్లో విద్యా ప్రమాణాలు పెరిగాయి. ఇదే సమయంలో సాంకేతిక విద్యా వ్యవస్థను కూడా బలోపేతం చేయటంపై ఏపీ ప్రభుత్వ దృష్టి పెట్టిందఏపీ విద్యా రంగంలో మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే మనబడి నాడు–నేడు అనే కార్యక్రమంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోంది ప్రభుత్వం. దీంతోపాటు అమ్మఒడి పథకం కింద రూ.15వేలు ఇస్తుండటంతో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల చేరిక సంఖ్య కూడా పెరిగింది. ఈ క్రమంలో జూన్ 12న 'జగనన్న విద్యా కానుక' పథకం కింద 43.10 లక్షల మంది విద్యార్థులకు విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ విద్యారంగంలో మార్పు తీసుకురావటంలో తమ ప్రభుత్వం ముందుందని అన్నారు. విద్యారంగాన్ని రానున్న రోజుల్లో ప్రక్షాళన చేస్తున్నట్లు ప్రకటించారు. పాఠశాల స్థాయి నుంచే సాంకేతికతను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ, ఐఎఫ్పీ స్క్రీన్‌లు, స్మార్ట్ పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. మరి వీటి వల్ల కలిగే ప్రయోజనం ఏంటి? ఆయా సాంకేతికత ఏ విధంగా విద్యార్థులకు ఉపయోగపడుతుందనే దాన్ని విశ్లేషిస్తే....ఇప్పటివరకు ఏపీలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్లాక్ బోర్డుపైన ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. తాజాగా సీఎం జగన్ బ్లాక్ బోర్డు స్థానంలో ఐఎప్పీలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ఐఎప్పీ స్క్రీన్‌లు ఆడియో వీడియో కంటెంట్‌లను ప్లే చేయడానికి, స్టోర్ చేయడానికి ఉపయోగపడతాయి. ఇటువంటి పరికరాలు ఇప్పటికే కొన్ని ప్రైవేట్ మరియు అంతర్జాతీయ పాఠశాలల్లో వాడుకలో ఉండగా.. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఇదే జరిగితే.. బోధనా తీరు మరింత ఎఫెక్టీవ్‌గా మారే అవకాశం ఉంది. విద్యార్థులు ఏమైనా ప్రశ్నలు అడిగినా వెంటనే గూగుల్‌లో సెర్చ్ చేసి వారి అన్ని డౌట్‌లను పరిష్కరించే అవకాశం ఉంటుంది. దీంతోపాటు డిజిటల్ బోధన వల్ల పిల్లలు ఆ అంశాన్ని ఎక్కువ రోజులు గుర్తుంచుకునే వీలుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు టెక్నాలజీ, ఆన్‌లైన్ మధ్యమాలను అందించటం ద్వారా డిజిటల్ యుగంలో వెనుకబాటుతనం లేకుండా మార్చవచ్చు. ఎప్పటికప్పుడు వచ్చే ట్రెండ్స్ కి తగ్గట్టు అప్డేట్ గా ఉండటానికి, వారు మరింత విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఇది సహాయపడుతుంది. పాఠ్యాంశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, లాంగ్వేజ్, చాట్ జీపీటీ వంటి అంశాలను ప్రవేశపెట్టేందుకు అధికారులు కృషి చేస్తున్నారని సీఎం తెలిపారు. ఇవే అందుబాటులోకి వస్తే.. భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించ డానికి వీలుంటుంది. అంతేకాకుండా.. రాష్ట్రంలోని విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలకు దీటుగా నిలచే అవకాశం ఏర్పడుతుంది. పాఠశాలల్లో ఆధునిక ఉపకరణాలు ప్రవేశపెట్టడంతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ లాంగ్వేజ్ మాడ్యూల్స్, చాట్ జీపీటీని పాఠ్యాంశాల్లో చేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం ప్రకటించారు. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ దీనిపై నివేదిక సిద్ధం చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హైస్కూల్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి కాన్సెప్ట్‌లను బోధించడం వల్ల ప్రపంచ స్థాయిలో అవకాశాలపై అవగాహన కలుగుతుందని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనేక విదేశీ విద్యాసంస్థల్లో ప్రవేశ పరీక్షా అవసరమైన టొఇఈఒలో 3 నుంచి 9 తరగతుల విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు యునైటెడ్ స్టేట్స్ ఆధారిత సంస్థ ఈూ (ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్)తో ఎంయూ (మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్)పై యూఎస్, యూరోపియన్ దేశాలు సంతకం చేశాయి. 2019–20లో, వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలతో సహా మొత్తం 45,000 ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా మాధ్యమంగా ఆంగ్లాన్ని ప్రవేశపెట్టింది. అంతేకాకుండా ప్రతి జిల్లాలో ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని అమెరికా దేశం పంపి ఆంగ్ల భాషా బోధనా నైపుణ్యాల పై ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని ఇటీవల సీఎం తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ విద్య కూడా అందకుండా పోయిందని... తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల స్థాయికి చేర్చే విధంగా దృష్టి సారిస్తోందని మంత్రి బొత్స చెప్పారు. నాడు – నేడు పథకం కింద పాఠశాలలను ఆధునీకరించేందుకు రూ.16,000 కోట్లు వెచ్చిస్తున్నామని... డిజిటల్ బోధనపై ప్రస్తుతం దృష్టి సారించామని పేర్కొన్నారు.

# జూలై 23న మరో కొత్త పార్టీ

**విజయవాడ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త రామచంద్ర యాదవ్ ప్రకటించారు. జులై 23వ తేదీన ఈ కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు ఆయన విజయవాడలో వెల్లడించారు. అదే రోజు గుంటూరు – విజయవాడ మధ్య నాగార్జున యూనివర్సిటీ ముందు ప్రజాసింహ గర్జన పేరిట పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దోపిడీ పాలన నడుస్తోందన్న రామచంద్ర యాదవ్.. అవినీతి రహిత సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూములు, మైనింగ్, ఇసుక పేరుతో అధికార పార్టీ ప్రతినిధులు వేల కోట్లలో దోపిడీ చేస్తున్నారని రామచంద్ర యాదవ్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టుల్లో రూ.30 వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆక్షేపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకు రావడంతో వైసీపీ విఫలం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావడంలో అధికార పార్టీ విఫలం అయిందని అన్నారు. అలాగే రాజధానిని కూడా కట్టలేకపోయారని.. మూడు రాజధానులని చెప్పి రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్ కల్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వినియోగిస్తూ... అణిచి వేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఒక ఫ్యాక్షన్ నాయకుడిని అధికారంలోకి తీసుకురావడం దురదృష్టకరం అన్నారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే రాజకీయ మార్పు కావాలన్నారు. తాను తీసుకురాబోయే పార్టీ వల్ల రాష్ట్రంలో నవశకం వస్తుందని వివరించారు

# విచ్ఛలవిడిగా మద్యం అమ్మకాలు

**చిన్నాభిన్నం అవుతున్న పేద కుటుంబాలు.**

**విజయవాడ**

విజయవాడ అజిత్ సింగ్ నగర్ వాంబే కాలనీలో తెల్లవారుజామునే పాల ప్యాకెట్ దొరకదేమో గాని మద్యం ఏరులై పారుతుంది. జనావాసాల మధ్య అనధికారికంగా బెల్ట్ షాపు నిర్వహిస్తు న్నారు అరికట్టాల్సిన పోలీస్ యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుండడంతో నిర్వాహకులకు మూడు పూవులు ఆరు కాయలు లామారింది. కాలనీవాసులకు శాపంగా? పరిణమించింది. తెల్లారి జామునే మద్యం విక్రయాలు జరుగుతుండంతో మందుకు బానిస అయిన వారు అప్పులు చేసి మరీ మద్యం తాగి అనారోగ్యం బారిన పడుతున్నారు. అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి, రోడ్డు వెంబడి తాగుబోతుల సైర విహారంతో ఇళ్ల నుండి బయటకు వచ్చేందుకు మహిళలు ఆందోళన గురవుతున్నారు..

# హైదరాబాద్ లో తగ్గిన రియల్ జోరు

**హైదరాబాద్ :**

హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు మందగించాయి. ఎన్నికలు, జీవో 111, ఇతర రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో క్రయ, విక్రయాలు తగ్గినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం మందగించినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్స్ అమ్మకాలు తగ్గాయి. వ్యవసాయ భూముల విక్రయాల్లో కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. కరోనా తర్వాత రెండేళ్ల పాటు రియల్ ఎస్టేట్ రంగం టాప్ గేర్ లో నడిచింది. అయితే గత కొంతకాలంగా రాష్ట్రంలో భూములు, స్థిరాస్తి అమ్మకాలు తగ్గినట్లు తెలుస్తోంది. జీవో 111 ఎత్తివేసిన ప్రాంతాలతో పాటు నగరంలోని కీలక ఏరియాల్లో అమ్మకాల జోరు తగ్గినట్లు నిపుణులు అంటున్నారు. వెంచర్లు, వందల ఎకరాలను ఉమ్మడిగా విక్రయానికి పెట్టినా కొనుగోలు చేసేవారి సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది. ఇందుకు రిజిస్ట్రేషన్లే నిదర్శంగా నిలుస్తున్నాయి. వ్యవసాయేతర భూముల విక్రయాలు గతేడాదితో పోలిస్తే లక్షకు పైగా డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు తగ్గినట్లు అధికారులు అంచనా వేశారు. గతేడాది జూన్?నాటికి 1.80 లక్షల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరగగా, ఈసారి 75 వేలు మాత్రమే రిజిస్టర్ అయ్యాయని అధికారులు వెల్లడించారు. వచ్చే రోజుల్లో అమ్మకాలు మరింత మందగించే పరిస్థితులు లేకపోలేదు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న క్రమంలో ఎన్నికల ఖర్చు కోసం నేతలు భూములు అమ్మే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రేట్లు చుక్కల్ని తాకడంతో మధ్యతరగతి, సామాన్యులు కొనుగోలు వెనకాడుతున్నారు. కొందరు రియల్ వ్యాపారులు బిజినెస్ కోసం స్థలాలు తీసుకునేందుకు రెడీగా ఉన్నప్పటికీ విధానపర నిర్ణయాలతో స్పష్టత రాని క్రమంలో కాస్త వెనక్కి తగ్గుతున్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న కారణంగా స్థిరాస్తి వ్యాపారులు, పెట్టుబడిదారులు భూములు కొనేందుకు ముందుకు రావడం లేదని సమాచారం. ప్రభుత్వం మారితే ఎలాంటి పరిస్థితులు ఉంటాయోననే ఆలోచనతో వారు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్లమెంట్ తో పాటు స్థానిక ఎన్నికలు ఉండడంతో భూముల క్రయ, విక్రయాలు తగ్గే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రియల ఎస్టేట్ కు రాజకీయంతో దగ్గర సంబంధం ఉండడంతో ఎన్నికల సమయంలో కొత్త ప్రాజెక్టులు ప్రారంభించేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉత్సాహం చూపించరువ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్లు గతేడాదితో పోలిస్తే భారీగా తగ్గుదల నమోదైందని అధికారులు వెల్లడిస్తున్నారు. అగ్రికల్చర్ భూముల విషయంలో ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 1,47,401 అప్లికేషన్లు రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుకు వచ్చాయి. ఇందులో పార్టిషన్, సక్సెషన్, నాలా కింద వచ్చినవి దాదాపు 40 వేలు ఉన్నట్లు సమాచారం. లక్ష డాక్యుమెంట్లు మాత్రమే క్రయ, విక్రయాలు జరిగాయి. గతేడాది ఏప్రిల్ 1 నుంచి జూన్ 16వ తేదీ వరకు పార్టిషన్, సక్సెషన్, నాలా మినహాయించి 1.51 లక్షల డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యాయి. అంటే గత ఏడాదితో పోలిస్తే 50 వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు తగ్గినట్లు తెలుస్తోంది. వ్యవసాయేతర భూములు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గతేడాది ఏప్రిల్ నుంచి జూన్ 16 దాకా 5.30 లక్షల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. ఈ ఏడాది అవి 4 లక్షల వద్దే ఉండిపోయాయి. మే నెల ప్రారంభం వరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల రిజిస్ట్రేషన్లు జోరుగా సాగాయి. జీవో 111 రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రిజిస్ట్రేషన్లు కాస్త మందగించాయి. 111 జీవో ఎత్తివేస్తే రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుందని భావించారు. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. మే 18న కేబినెట్ సమావేశంలో 84 గ్రామాల్లో నాలా, చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్‌కు అనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతాల్లో హెచ్ఎండీఏ పరిధిలోని భూములకు ఉన్న నిబంధనలు ఉంటాయని ప్రభుత్వం చెప్పినప్పటికీ అధికారిక ఉత్తర్వులు వెలువడలేదు. హెచ్ఎండీఏ నిబంధనలు ఆ గ్రామాల్లో అమలు చేస్తే కోర్టులు, ఎన్జీటీ నుంచి అభ్యంతరాలు వచ్చే అవకాశం ఉండడంతో కొనుగోలు దారులు కాస్త జంకుతున్నారు.

# ధాక్రేకు ఎదురు దెబ్బ

**ముంబై :**

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) నాయకుడు ఉద్ధవ్ ఠాక్రేకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఏకనాథ్ షిండే వర్గం ఆయనకు కూడా ఈ దెబ్బ తగిలింది. మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలు (ఎమ్మెల్సీ) మనీషా కయాండే ఉద్ధవ్ ఠాక్రే వైపు నుంచి తప్పుకున్నారు. ఆమె ఈ సాయంత్రం శివసేన (షిండే వర్గం)లో చేరనున్నారు. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) ఎమ్మెల్సీ మనీషా కయాండే ఈరోజు సాయంత్రం శివసేనలోకి ప్రవేశిస్తారని శివసేన నాయకుడు సంజయ్ సిర్సత్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సమక్షంలో ఆమె అధికార నివాసమైన వర్ష బంగ్లాలో శివసేనలో చేరనున్నారు. దీంతో ఠాక్రే గ్రూపులో ఆందోళన పెరిగింది. ఠాక్రే గ్రాండ్ క్యాంప్ రోజున ఓ ఎమ్మెల్యే శివసేనలో చేరతారనే చర్చ సాగుతోంది. ముఖ్యంగా మునిసిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పార్టీ ప్రవేశం అత్యంత కీలకంగా మారింది. రాష్ట్రంలోని అనేక ప్రధాన మున్సిపాలిటీల గడువు ముగిసింది. రానున్న కాలంలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో ఠాక్రే వర్గం నుంచి షిండే వర్గంలోకి జోరుగా చేరికలు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు చాలా మంది కార్పొరేటర్లు, ఆఫీస్ బేరర్లు ఠాక్రే వైపు వదిలి శివసేనలో చేరారు. శాసనసభ, శాసన మండలి రెండింటిలోనూ ఠాక్రేకు కొద్దిమంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఠాక్రేకు చెందిన ఎమ్మెల్యేలు క్రమంగా శివసేనలో చేరుతుండడంతో ఠాక్రే వర్గానికి ఆందోళన పెరిగింది. శాసనమండలి ఎమ్మెల్యే మనీషా కయాండే శివసేనలో చేరనున్నారు. 2009లో సియోన్ బీజేపీ నుంచి కోలివాడ నుంచి పోటీ చేశారు. ఆ తర్వాత 2012లో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో శివసేనలో చేరారు. 2018లో థాకరే ఆయనకు లెజిస్లేటివ్ కౌన్సిల్ బాధ్యతలు అప్పగించారు.

# 3 నెలల ముందే 70 సీట్లు ప్రకటన

**హైదరాబాద్ :**

2024 ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. కర్నాటక ఎన్నికల్లో వచ్చిన జోష్‌తో తెలంగాణలోనూ సత్తా చాటాలని చూస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణలోనూ కర్నాటక ప్లాన్ అమలు చేయాలని టీ.కాంగ్రెస్ నేతలు కసరత్తు ప్రారంభించారు. 3 నెలల ముందే 60శాతం సీట్లు ప్రకటించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఢిల్లీ టూర్‌తో తెరపైకి కీలకాంశాలు వచ్చాయి. తెలంగాణపై ఫోకస్ పెంచాలని కోమటిరెడ్డి కాంగ్రెస్ పెద్దలను కోరినట్లు సమాచారం. ఇదిలా ఉంటే 3 నెలల్లో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలు కవర్ అయ్యేలా ప్రియాంక టూర్ ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. టీ కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం నింపేలా అగ్రనేతలు పర్యటనలు చేపడుతున్నారు. పాదయాత్రలు, పర్యటనలకు సిద్ధమవుతున్నారు. బెంగళూరు కేంద్రంగా రేవంత్‌రెడ్డి రాజకీయ మంత్రాంగం రచిస్తున్నారు. ఇప్పటికే భట్టివిక్రమార్క పాదయాత్రతో నేతల్లో జోష్ నింపుతున్నారు. కర్నాటక విజయం తర్వాత బీఆర్ఎస్ కూడా ఫోకస్‌ను కాంగ్రెస్ వైపు మళ్లించినట్లు కనిపిస్తోంది. టీకాంగ్రెస్ తమ ప్రధాన ప్రత్యర్థిగా కేసీఆర్ భావిస్తున్నట్లు పరిస్థితులు చూస్తుంటే అర్థమవుతోంది. కర్నాటక వ్యూహాన్ని తెలంగాణ అమలు చేసేందుకు టీ కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. కర్నాటక లాగానే మూడు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నిస్తున్నారు. కనీసం 60శాతం సీట్లు ముందే ప్రకటించేలా వ్యూహరచన చేస్తున్నారు. మరి కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలిస్తాయా.? కర్నాటకలో వర్కవుట్ అయిన ప్రయోగం తెలంగాణలో సక్సెస్ అవుతుందో తెలియాలంటే కాలమే సమాధానం చెప్పాలి

# మహిళలు ఏ దుస్తులు వేసుకోవాలో..హోం మంత్రి చెబుతారా!

**మహిళలకు బహిరంగ క్షమపణ చెప్పాలి**

**తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు భవనం**

**షకీలారెడ్డి డిమాండ్..**

**హైదరాబాద్,**
మహిళలు ఏ దుస్తులు వేసుకోవాలో హె?ం మంత్రి చెబుతారా..?రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు పెరుగుతున్నా .. వీటిపై చర్యలు తీసుకోవడం మానేసి,రాష్ట్ర హె?ం మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం బాధాకరం అన్నారు రాష్ట్ర తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.. ఒక కళాశాలలో తలెత్తిన వివాదం నేపథ్యంపై రాష్ట్ర హోం మంత్రి మహ్మామూద్ అలీ ప్రసంగంలో మహిళలు యూరోపియన్ల తరహాలో పొట్టి దుస్తులు వేసుకుంటే ఇబ్బందని, అలా కురచ దుస్తువులు వేసుకునే మహాళలు ఇబ్బందుల పాలవుతున్నారన్న వ్యాఖ్యాలను రాష్ట్ర తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి తీవ్రంగా కండించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ..ప్రతి ఇంట్లో ఆడవాళ్లు ఉంటారు.. అలాగే హె?ం మంత్రి ఇంట్లోను ఆడవాళు ఉంటారని గుర్తించుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. బాధ్యతాయుతమైన హె?దాలో ఉన్న రాష్ట్ర మంత్రి బాధ్యతను మరిచి మహిళల పై మాట్లాడే మాటలు సమాజానికి తప్పుడు సంకేతాలు ఇస్తాయన్నారు. హె?ం మంత్రి మహిళలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బోడపాటి షేజల్ అనే మహిళా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని, రాష్ట్ర పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. షేజల్ ఢిల్లీలో మానవ హక్కుల సంఘానికి అలాగే సిబిఐకి ఫిర్యాదు చేశారు. ఆత్మహత్య యత్నం చేశారని ఆమె అన్నారు. తనకు తెలంగాణ రాష్ట్ర పోలీసుల దర్యాప్తుపై విశ్వాసం లేదని స్పష్టం చేశారు. షేజల్ ఫిర్యాదుపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఎందుకు విచారణ జరిపించడం లేదు? అని ప్రశ్నించారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వయంత్రాంగం దృష్టిపెట్టి ఈ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో మహిళా అఘాయిత్యాలపై నమోదు అవుతున్న కేసులలో 2 శాతం మాత్రమే న్యాయం జరుగుతున్నది. పోలీసుల అలసత్వం వల్లే మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల కేసులలో శిక్షలు పడటం లేదన్నారు. ఇలాంటి వాఖ్యలు చేసే మంత్రులను ముఖ్యమంత్రి నియంత్రించాలని విన్నవించారు. వెంటనే హె?ం మంత్రి మహిళల దుస్తులపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, క్షమాపణ చెప్పాలని రాష్ట్ర తెలుగు మహిళా విభాగం తరపన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని మీడియా సమావేశంలో తెలిపారు.

# వన్ టౌన్ ప్రాంతంలో కుప్పకూలిన పాత భవనం బాల్కనీ

**విశాఖపట్నం**

విశాఖ వన్ టౌన్ ప్రాంతంలో ఒక పాతభవనం బాల్కనీ కుప్పకూలింది. ఆదివారం రాత్రి కురిసిన న వర్షానికి భవనం బాల్కనీ కూలిపోయింది. ఈ ప్రమాదంలో చిట్టిబొయిన నాగరాజు(50) , ప్రవీణ్ (25) వ్యక్తులకు గాయాలు అయ్యాయి. గాయలైన వారిని 108 లో చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. ప్రమాద సమయంలో భవనంలోనే కుటుంబ సభ్యులు వున్నారు. అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకొని సహాయం చర్యలు చేపట్టార. భవనం నుంచి చిన్న బాబు తో సహా ఐదుగురిని సురక్షితంగా బయటికి తీసారు.

## ఏడుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

**కడప**
ఖైదీ పరారు విషయంపై డీఐజీ అదేశాల మేరకు ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఏడుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు వేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడ జైలులో రిమాండ్ ఖైదీ ఎం.నాగిరెడ్డిని కొం డాపురంలో ఓ దొంగతనం కేసుపై జమ్మలమడుగు కోర్టులో ప్రవేశపెట్టారు. తిరిగి ధార్వాడ జైలుకు తీసుకెళుతుండగా గురు వారం రాత్రి కొండాపురం పోలీస్ స్టేషన్ లో పోలీసుల కళ్లగప్పి పరారయ్యాడు. ఈ విషయంపై కడప ఎఆర్ ఏఎస్ఐ సుధాకర్, ఎఆర్ పిసి నాయక్, ఏఆర్ పిసి దేవానంద్, కొండాపురం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఉత్తమరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివశంకర్రెడ్డి, రాంబాబు, పి.వి రమణలను సస్పెండ్ చేశారు. పరారైన ఎం. నాగిరెడ్డి పై సుమారు 90 కేసులు ఉన్నట్లు సమాచారం.

## ఘనంగా స్వర్ణ సంపెంగ ఆర్చన

**విశాఖపట్నం**
విశాఖ సింహాచలం వరాహలక్ష్మీనృసింహ స్వామికి ఘనంగా స్వర్ణ సంపెంగల తో ప్రత్యేక అర్చన చేశారు. ఆర్జిత సేవ ల్లో భాగంగా స్వామివారికి స్వర్ణపు ష్పార్చన చేస్తారు. ఇందులో భాగంగా సుప్రభాత సేవ, ప్రభాత ఆరాధనల తర్వాత ఉత్సవమూర్తి గోవిందరా జస్వామిని ఉభయదేవేరులతో కల్యాణ మండపంలోని రజిత సింహాసనంపై అధిష్టింపజేశారు.ఆలయ ఉప ప్రధానా ర్చకుడు కేకే ప్రసాదాచార్యులు ఆధ్వ ర్యంలో అర్చకులు అష్టోత్తర శతనామా లు పఠిస్తూ పసిడి సంపెంగలతో పూజ లు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తుల కు వేదాశీర్వ చనాలు, ప్రసాదాలను అందజే శారు.

## కొత్తపల్లి ఆరోపణలు సరికావు

**నరసాపురం**
పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ను అడ్డుకునేందుకు పవన్ కళ్యాణ్ అభిమానులను భయ భ్రాంతులను చేయడానికి వైసిపి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడున్నారని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మీడియా సమావేశంలో ఆరోపణలు చేయడం సరికాదని నరసాపురం డి.ఎస్.పి.మనోహరాచారి అన్నారు.గత సంవత్సరంలో కేసులు పెండింగ్ లో వున్నాయని. అటువంటి కేసులు క్లియర్ చేస్తున్నామని దానిలో భాగం గా గతంలో కేసుకి సంబందించిన నోటీసు పంపామని.ఇందులో ఏవిధమైన రాజకీయం లేదని. వారాహి యాత్రకు ఇతర జిల్లాలో ఏవిధమైన డైరక్షన్ వుందో మన జిల్లాలో కూడా అదేవిధంగా డైరక్షన్ వుంటుందని ఏవిధమైన రాజకీయ కక్షలు లేవని మీడియా సమావేశంలో డి.ఎస్.పి. మనోహరాచారి తెలిపారు

## భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్**

ఇదివరకు పంజాబ్‌లో తరచూ మత్తు పదార్థాల గుట్టు రట్టు అయ్యేది. ఇప్పుడు మన తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ మాఫియాలు రెచ్చిపోతున్నాయి. చాక్లెట్లు అమ్మినట్లుగా డ్రగ్స్ అమ్మేస్తున్నాయి. ఈరోజు ఉదయం తాజాగా హైదరాబాద్... మైలార్ దేవ్ పల్లిలో భారీగా డ్రగ్స్‌ని పట్టుకున్నారు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు.వట్టేపల్లి, దుర్గానగర్ చౌరస్తా దగ్గర డ్రగ్స్ అమ్ముతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు. మొత్తం 400 మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్‌లను సీజ్ చేశారు

## గుర్తు తెలియని వాహనం డీకొని ముగ్గురికి గాయాలు



**అంబేద్కర్ కోనసీమ**

జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం జొన్నాడ 216ఏ నెంబరు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయలవ్వగా వారిలో పట్నాల ప్రశాంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఆటోని గుర్తు తెలియని వాహనం డి కొనడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. వీరంతా ధవలేశ్వరం గ్రామానికి చెందినవారుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ పై రాజమహేంద్రవరం తరలించారు.

## కారు చీకటిలో ఆర్టీసీ కాంప్లెక్స్...!

**మన్యం**
పార్వతీపురం మన్యం జిల్లా.... ఆర్టీసీ కాంప్లెక్స్ కారు చీకట్లో మగ్గుతోంది. ఇప్పటికే ఎక్కడ ఆగిపోతాయో తెలియని డొక్కు బస్సులు, సమయానికి రాని బస్సులతో, తిరగని ఫ్యాన్లు, నీరు రాని కొళాయిలతో ప్రయాణికులకు నరకం చూపిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం, రాత్రిపూట ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో కనీసం లైట్లు లేకుండా పాలన సాగిస్తోంది. పార్వతీపురం ప్రజల చేతకానితనమో, లేక పాలకుల పరిపాలన నైపుణ్యమో గాని అధికారులకు అలుసుగా మారుతోంది. చీకటి అలముకున్న ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రయాణికులు...ముఖ్యంగా మహిళా ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. లైట్లు లేని ఆర్టీసీ ప్రాంగణంలో పలు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కనీసం పోలీస్ అధికారులు అయినా జరగకూడని సంఘటన జరగకముందే చర్యలు చేపడితే బాగుంటుంది. పొరపాటునో , గ్రహపాటునో ప్రజలు అధికారం ఇస్తే ఇంత దారుణంగా పాలించడం పాలకులకు తగదు.

# అన్ని పార్టీలకు ఫ్యానే టార్గెట్

**విజయవాడ :**




రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రత్యర్థి పార్టీలన్నింటితోనూ పోటీ పడాలి. తెలంగాణలో మూడు పార్టీలు అధికారం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అధికార తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుత భారాస), కాంగ్రెస్, బీజేపీ. బండి సంజయ్ పగ్గాలు చేపట్టిన తర్వాత బీజేపీ అక్కడ శరవేగంగా దూసుకుపోతోంది. కర్ణాటకలో గెలుపుతో కాంగ్రెస్ కూడా ఉత్సాహంగా ఉంది. తొమ్మిదేళ్లుగా అధికారాన్ని అనుభవిస్తున్న భారాస మూడో గెలుపు కోసం ప్రయత్నిస్తోంది. మూడు పార్టీలు ఒకదానిపై మరొకటి తీవ్రమైన విమర్శలు చేసుకుంటాయి.ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. బీజేపీ, తెలుగుదేశం, జనసేన వచ్చే ఎన్నికల్లో అధికారాన్ని సాధించడమే లక్ష్యమని ప్రకటిస్తున్నాయి. మొన్నటి వరకూ పొత్తుల కబుర్లాడిన ఈ మూడు పార్టీలు ఇప్పుడు ఒంటరిగానే అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నాయి. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన అమిత్‌షా 20 ఎంపీ సీట్లను టార్గెట్ ఫిక్స్ చేశారు. అంటే ఎనభై శాతం సీట్లన్నమాట. అలా అయితే 80 శాతం ఎమ్మెల్యే స్థానాలు కూడా సాధించి అధికారంలోకి వచ్చే అవకాశం కూడా ఉన్నట్లే కదా! తెలుగుదేశం తమ టార్గెట్ 160 సీట్లు అంటోంది. పవన్ కళ్యాన్ కూడా వారాహి విజయయాత్రలో తనను సీఎం చేయాలని ఓటర్లను కోరుతున్నారు. బంగారు ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తానని చెబుతున్నారు అధికార వైకాపాపై తీవ్రమైన ఆరోపణలు చేయడం.. సీఎం జగన్మోహన్‌రెడ్డిని వ్యక్తిగతంగా నిందించడం. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. బీజేపీ, టీడీపీ, జనసేన కేవలం అధికార పార్టీనే విమర్శిస్తాయి. ఈ మూడూ తమలో తాము విమర్శించుకోవు. నిజానికి సొంతంగా అధికారంలోకిరావాలనుకుంటే ప్రత్యర్థులందరితోనూ పోరాడాలి. ఇతర పార్టీలను కూడా విమర్శిస్తే... న్యూట్రల్ ఓట్లు, ప్రత్యర్థి పార్టీలంటే గిట్టని వాళ్ల ఓట్లు వస్తాయి. కానీ మూడు పార్టీలూ జగన్‌నే టార్గెట్ చేస్తూ పరోక్షంగా మేమంతా ఒక్కటే అనే భావాన్ని ప్రజల్లో కలిగిస్తున్నారు. పొత్తుల్లేవు అంటూ రహస్య అవగాహనతో పనిచేస్తున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. జగన్ మాత్రం తాను ఒక్కడినే పోరాడతానని చెబుతున్నారు. కానీ బీజేపీకి, వైకాపాకు మధ్య రహస్య ఒప్పందం ఉందని మరో వెర్షన్ కూడా వినిపిస్తోంది. ప్రజలు ఎవరితో పొత్తు పెట్టుకుంటారో చూడాలి.

# కంట కన్నీరు... పంట పన్నీరు...

**రాజమండ్రి :**

పవన్ కళ్యాణ్ జూన్ 14న ప్రారంభించిన వారాహి విజయ యాత్ర ఊహించిన దానికంటే విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఈ విషయం తెలుగు దేశానికీ కొంత ఊరట కలిగిస్తున్నా, మరో వైపు ఇబ్బంది కూడా పెడుతోంది. ఎన్నికల్లో పవన్ ఇమేజ్ తమకు ఉపయోగపడుతుందని వాళ్ళు భావిస్తూ ఉండొచ్చు. కానీ యాత్రలో అనూహ్య జన స్పందన దేశం నేతల పునరాలోచనలో పడేస్తోంది. యాత్ర సందర్భంగా చేస్తున్న ప్రసంగాల్లో పవన్ కళ్యాణ్ తనని సీఎం చేయాలని అభిమానులను అభ్యర్థి స్తున్నారు. వైకాపా నేతలకు కొన్నిసార్లు సీరియస్ గా వార్నింగ్ ఇస్తున్నారు. మరికొన్నిసార్లు వెటకారంతో వాళ్లని ఇరుకుని పెడుతున్నారు. పవన్ ప్రసంగాలకు ఆయన అభిమానులతో పాటు, స్థానికులు కూడా చప్పట్లతో పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. యువగళం పేరుతో లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ఈ స్థాయిలో స్పందన లేకపోవడం తెలుగుదేశం వర్గాలను ఇరుకుని పెడుతోంది.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ పొత్తుల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఉండొచ్చు. భవిష్యత్తులో ఆయన రాష్ట్రమంతా పర్యటించిన తర్వాత జనం స్పందన చూసి అసెంబ్లీ సీట్లు బేరసారాలకు దిగొచ్చు. ఓ పదో, ఇరవ- య్యో సీట్లు ఇచ్చి జనసేన అభిమానులను తమ ఓటు బ్యాంకుగా మార్చుకోవాల నుకున్న తెలుగుదేశం పార్టీ ఆశలకు వారాహి విజయ్ యాత్ర కళ్ళెం వేస్తున్నట్లు ఉంది. తమ షేర్ సీట్లను పెంచమని జనసేన కోరవచ్చు. యాభై నుంచి బేరం మొదలు పెట్టె అవకాశాలు ఉన్నాయి. ఇలా అయితే చంద్రబాబు నిజంగా ఇరుకున పడతారు.చంద్రబాబుకు ఉన్న మీడియా మద్దతు పవన్ కళ్యాణ్ కి లేదు. ప్రస్తుతం కూడా చంద్రబాబుని సపోర్ట్ చేసే మీడియా వారాహి విజయ యాత్రను పెద్దగా హైలైట్ చేయడం లేదు. పవన్ వైకాపా నాయకులను, ముఖ్యంగా ముఖ్యమంతి జగన్ ని తిడితే బాగా హైలైట్ చేస్తోంది. లోకేష్ పాదయాత్రకి ఇచ్చిన ప్రాధాన్యతని వారాహి విజయ యాత్రకు ఇవ్వడం లేదు. పొత్తుల విషయంలో పవన్ ను వెనక్కి లాగేది చంద్రబాబుకి ఉన్న మీడియా బలం మాత్రమే. బయటకు చెప్పలేక పోతున్నా వారాహి విజయ యాత్ర మాత్రం తెలుగు దేశానికి ఒకేసారి మోదాన్ని, ఖేదాన్ని కలిగిస్తున్నాయి.

# మాన్నురు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్**

**చొప్పదండి**



మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో తహసీల్దార్ కు మున్నూరు కాపు సంఘం నాయకులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమం కోసం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 5వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయిం చాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో విద్యార్థులకు హాస్టల్ భవనాలు నిర్మించాలి, మరియు ఇతర భూమి స్థలానికి రెండు కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని అన్నారు. భవనానికి కోకాపేటలో మున్నూరు కాపులకు ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమి ఐదు కోట్ల రూపాయల నిధులు ఏ విధంగా సరిపోడం లేదనీ జనాభా నిష్పత్తి ప్రకారం దాని రెట్టింపు చేయాలని, పలు మున్నూరు కాపుల సమస్యలు సంక్షేమం పైన గంగాధర మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ మడ్లపెల్లి శ్రీనివాస్,గంగాధర సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సామంతుల శ్రీనివాస్,దొడ్ల ఎల్లారెడ్డి,రుద్రాక్ష శ్రీనివాస్,కట్ల శ్రీనివాస్, నలువాల సతన్న,ఆకుల మనోహర్ ,ప్రశాంత్, పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసంపూర్తిగా నిలిచిపోయిన నాడు నేడు పనుల అవినీతిపై విచారణ చేయాలి

**ఏఐఎస్ఎఫ్ డిమాండ్**

**కౌతాళం**
కౌతాళం మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన నాడు నేడు పనుల అవినీతిపై విచారణ చేయాలి ,జిల్లా వ్యాప్తంగా పెండింగులో ఉన్న జగనన్న విధ్యాకానుక, కిట్లను ప్రతి విద్యార్థికి అందేలా పంపిణీ చేయాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నామని ఏఐఎస్ఎఫ్ సభ్యులు ఉపేంద్ర పేర్కొన్నారు సోమవారం తహసిల్దార్



కార్యాలయంలో స్పందన కార్యక్రమం లో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. అధికారులు స్పందించి విచరణ చేపట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం గా కోరుచు న్నాము. ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధక్షులు ఉపేంద్ర మరియు. మేఘనత్. సాయి వర్మ. కిషోర్. రాజ్జు. అనిల్. చిన్న పాల్గొన్నారు.

## తల్లి ఇద్దరు కుమారులు మిస్సింగ్






**సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విద్యుత్ నగర్ కాలనీలో తల్లి ఇద్దరు కుమారులు మిస్సింగ్ అయ్యారు. గుంటూరు జిల్లాకు చెందిన యేసయ్య తన కుటుంబ సభ్యులతో జీవనోపాధి గురించి విద్యుత్ నగర్ నాలుగు రోజులకి క్రితం వలస వచ్చాడు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారులను అఖిలేష్ ,పృథ్విని స్థానిక పాఠశాలలో చేర్పించారు. శనివారం పాఠశాలకు వెళ్లిన కుమారులు సాయంత్రం తల్లి యశోద పిల్లలను తీసుకురానికే స్కూల్ వద్దకు వెళ్ళింది. రాత్రి అయిన భార్య, పిల్లలు ఇంటికి రాకపోవడంతో యేసయ్య వారి కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కొల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కూలీలకు గాయాలు

**యాదాద్రి**



యాదాద్రి భువనగిరి జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూలీలను తీసుకువెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని, డిసిఎం లారీ ఢీకొట్టడంతో.. 13 మంది కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామానికి వ్యవసాయ పనుల్లో కూలీలుగా పనిచేసేందుకు వెళుతున్న టాటా ఏస్ వాహనం.. భువనగిరి మండలం, మాస్కుంట సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది.

## పాస్టర్ నియామకంలో ఘర్షణ

**ఒంగోలు**
ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామం లోని ఎస్సీ కాలనీ లో చర్చి పాస్టర్ ను నియమించే విషయంలో వైసీపీ, టీడీపీ నాయకులు మధ్య ఘర్షణ జరిగింది.ఈ ఘర్షణలో కార్యకర్తలు గొడ్డళ్లు,కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో 17 మందికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారిలో 6 మందికి తలలకు తీవ్ర గాయాలు అవ్వగా 9 మందికి స్వల్ప గాయాలయ్యాయి క్షతగాత్రులు మార్కాపురం జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.పోలిసులు జిల్లా వైద్యశాల వద్దకు చేరుకుని క్షతగాత్రుల ఫిర్యాదు తో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొన్న ఆటో

కొత్తపేట
కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం జొన్నాడ 216ఏ నెంబరు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గరికి గాయలవ్వగా వారిలో పట్నాల ప్రశాంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఆటో గుర్తు తెలియని వాహనాని డీ కొనడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. వీరంతా ధవలేశ్వరం గ్రామానికి చెందినవారుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ పై రాజమహేంద్రవరం తరలించారు

## పశువుల మందపై పెద్ద పులి దాడి



**నంద్యాల :**
ఆత్మకూరు మండలం పెద్ద అనంతపురం గ్రామ సమీపంలో సోమవారం ఉదయం అవుల మంద పై పెద్దపులి దాడి చేసింది. ఈ దాడిలో రెండు అవులు మృతి చెందాయి. పులి దాడిని ప్రత్యక్షంగా చూసిన పశువుల కాపర్లు కేకలు వేయడంతో పులి అడవులలోకి పారిపోయింది. సమాచారం అందుకున్నఅటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పులి దాడి చేసిన వివరాలను సేకరించారు. ఇటీవల అడవి సమీప గ్రామాలలో పశువులపై తరుచు పులులు దాడులు చేస్తున్నాయని, పులుల బారి నుంచి తమను కాపాడాలని స్థానికుల వేడుకున్నారు. పులి దాడితో భయపడుతున్న ప్రజలకు భరోసా ఇస్తూ, పికెట్ ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

## బైకు ప్రమాదంలో తల్లికొడుకులు మృతి

**ములుగు**
ములుగు జిల్లా తాడ్వాయి,పస్రా మధ్య చెట్టును ఒక ద్వి చక్ర వాహనం ఢీ కొట్టింది. ఘటనలో తల్లి, కొడుకులు మృతి చెందారు. మృతులు కన్నాయి గూడెం మండలం బుట్టాయి గూడెం గ్రామానికి చెందిన కావిరి రమాదేవి,కావిరీ స్టీవెన్ గా గుర్తించారు. వీరు కలెక్టర్ కార్యాలయం లో పని నిమిత్తం ములుగు వెళుతున్న సందర్భంలో తాడ్వాయి,పస్ర మధ్య ద్వి చక్ర వాహనం చెట్టును ఢీ కొని మృతి చెందారు.

# క్యాడర్ ను సిద్ధం చేసే పనిలో వైసీపి

**విజయవాడ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతోంది. అధికారంలో ఉన్న పార్టీగా మరింత జోష్‌లో ఉండాల్సిన ఆ పార్టీ .. క్యాడర్‌లో ఉత్సాహం కనిపించక డీలా పడుతోంది. ఇప్పటి వరకూ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లేందుకు చేపట్టిన కార్యక్రమాల్లో దేంట్లేనూ క్యాడర్ ను భాగం చేయలేదు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులే చూసుకున్నారు. దీంతో వారంతా నిద్రాణంగా మారిపోయారు. ఆ పరిస్థితి గుర్తించి ఇప్పుడు వారందర్నీ మళ్లీ యాక్టివ్ చేసేందుకు వైఎస్ఆర్‌సీపీ అనుబంధ సంఘాల చీఫ్ విజయసాయిరెడ్డి రంగంలోకి దిగారు. వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. విజయసాయిరెడ్డి ఇటీవల అనుబంధ సంఘాలతో విస్తృతంగా సమావేశం అవుతున్నారు. . యువత, విద్యార్థి, మహిళ, కార్మిక, డాక్టర్ ఇలా అనేక రకాల అనుబంధ సంఘాలు ఎన్నికలకు ముందు విస్తృతంగా పని చేశాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దగా పని లేకపోవడంతో వారు సైలెంట్ అయిపోయారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోలేదన్న భావన ఆ పార్టీ క్యాడర్ లో ఎక్కువ ఉంది. వాలంటీర్లను నియమించి.. అన్ని బాధ్యతలు వారికే ఇచ్చారు. దీంతో వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలకు తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్న ఆనందం లేకుండా పోయింది. అదే సమయంలో సీఎం జగన్ .. ద్వితీయ శ్రేణి నాయకత్వానికి చాలా దూరంగా వెళ్లారు. ఎమ్మెల్యేలనే కలవడం కష్టంగా మారింది. ఇక స్థానిక నేతల్ని కలుస్తారా అధికారంలోకి వచ్చాక పార్టీకి క్యాడర్ ఉందన్న సంగతిని జగన్ మర్చిపోయారని చాలా కాలంగా ఆ పార్టీలో విమర్శలు ఉన్నాయి. అన్నీ వాలంటీర్లే చేస్తున్నారు. బూత్ ఇంచార్జులకూ పని లేదు . ఇప్పుడు మళ్లీ అందరి అవసరం పడింది. ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో ఇలాంటి పరిస్థితిని మార్చి మళ్లీ ద్వితీయ శ్రేణి నేతల్ని పూర్తి స్థాయిలో యాక్టివ్ చేసేందుకు సీఎం జగన్ రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల గృహసారథుల్ని నియమించాలని ఆదేశించారు. ఇప్పుడు జిల్లాల పర్యటనలకు వెళ్లినప్పుడు ప్రత్యేకంగా ద్వితీయ శ్రేణి నేతలతో మాట్లాడాలని అనుకుంటున్నారు. నియోజకవర్గాల సమీక్షలు చేస్తున్నప్పుడు ఒక్కో నియోజకవర్గం నుంచి యాభై మంది ద్వితీయ శ్రేణి నేతల్ని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ కు పిలిపిస్తున్నారు. అయితే అవి తరచుగా జరగడం లేదు. అందుకే సీఎం జగన్ జిల్లా పర్యటనకు వెళ్లే సందర్భంలో స్థానిక శాసనసభ్యులతోపాటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమైన ద్వితీయ స్థాయి నాయకులకు కూడా ఆ సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానించాలని నిర్ణయించారు. అయితే ఇది కూడా అంత చురుకుగా సాగడం లేదు. మరో వైపు వైసీపీ సోషల్ మీడియా బలగం కూడా తగ్గిపోయింది. కరెంట్ చార్జీలపై విస్తృతంగా వ్యతిరేక ప్రచారం జరుగుతూంటే.. సరైన కౌంటర్ ఇవ్వలేకపోతున్నారు. దీంతో పరిస్థితిని గమనించిన సోషల్ మీడియా చీఫ్ సజ్జల భార్గవ.. చదువుకుని ఐటీ ఉద్యోగాలు చేసే వారి నుంచి వారియర్స్ ను ఎంపిక చేసుకోవాలనుకున్నారు. బెంగళూరు, చెన్నై , హైదరాబాద్‌లో సమావేశాలు పెట్టి ఐటీ ఉద్యోగుల్ని వైసీపీ కోసం పని చేయమని సూచించారు. కనీసం లక్ష మందిని అయినా సోషల్ మీడియా వారియర్స్ ను పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కానీ ఇందులోనూ అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. మొత్తంగా పార్టీ అనుబంధ సంఘాలను యాక్టివేట్ చేయడం.. విజయసాయిరెడ్డికి పెద్ద సవాల్ గా మారింది. క్యాడర్ అసంతృప్తిని తగ్గించడమే ఇప్పుడు పెద్ద టాస్క్ గా మారిపోయింది.

# ఖమ్మంలో డ్రగ్స్ కేసు మూలాలు

**హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో కలకలం రేపిన డ్రగ్స్ కేసు మూలాలు ఖమ్మంలో గుర్తించారు. ఇది కాస్తా బడా వ్యాపార వేత్తలు, ప్రముఖులు నివసిస్తున్న శ్రీరాం హిల్స్ పరిసర ప్రాంతాలకు పాకినట్లు తెలుస్తున్నది. ఖమ్మం నగరం శివారు ప్రాంతంగా ఉన్న శ్రీరామ్ హిల్స్‌ను కొంతమంది అక్రమ వ్యాపారాలు, భూ దందాలు వంటి మరెన్నో అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా మార్చుకున్నట్లు తెలుస్తున్నది. డ్రగ్ పెడ్లర్ కేపీ చౌదరి ఖమ్మంలో ప్రముఖులు నివాసం ఉండే ప్రాంతానికి వచ్చి మంతనాలు జరిపాడని తెలుస్తున్నది. అధికారులతో కొన్ని భూ వివాదాల్లో తల దూర్చి కోట్లల్లో సంపాదించాడని సమాచారం. గృహ సముదాయంలో ఎవరి ఇంటికి వచ్చాడు.. ఎందుకు వచ్చాడు.. ఎలాంటి వ్యాపారం నిర్వహించాడు వంటి అంశాలపై గోప్యంగా విచారణ జరుగుతున్నది. ఇతను ఎవరి కోసం ఖమ్మం రాకపోకలు సాగించాడు అనే కోణంలో కూపీ లాగుతున్నట్లు సమాచారం. మరోవైపు ఇతడితో అంటకాగిన అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రగ్ పెడ్లర్ కేపీచౌదరి వ్యవహారం ఇదే సముదాయానికి చుట్టుకొని ఉండటం సరికొత్త వివాదానికి తెరతీసిందని సమాచారం. కేపీ చౌదరి ఖమ్మం వాసి కావడం అనేక మంది ఇదే సామాజిక వర్గం నుంచి సినీ ఇండస్ట్రీలో ఉండటం వారితో పరిచయాలు ఉండటంతో పాటు ఖమ్మం, హైదరాబాద్ రాకపోకలు సాగిస్తుండటంతో ఈ వివాదానికి ఆజ్యం పోసినట్లు అయిందని భావిస్తున్నారు. కేపీ చౌదరి ఖమ్మంలో అనేక మంది ప్రముఖులు నివాసం ఉండే ప్రాంతానికి వచ్చి కొంత మంది ప్రముఖులతో మంతనాలు జరిపాడని సమాచారం. ప్రముఖ అధికారులతో కొన్ని భూ వివాదాల్లో తల దూర్చాడని సమాచారం. ఇతనికి ఉన్న పరిచయాలతో హైదరాబాద్, ఖమ్మంలో పలు భూ దందాల్లో జోక్యం చేసుకొని కోట్లల్లో అక్రమార్జనకు పాల్పడినట్లు సమాచారం. కేపి చౌదరికి వచ్చి పోయే ఆ భారీ గృహ సముదాయంలో ఎవరి ఇంటికి వచ్చాడో ..? ఎందుకు వచ్చాడో ..? ఎలాంటి వ్యాపారం నిర్వహించాడో తెలియాల్సి ఉంది. ఆయన రాకపోకలకు సంబంధించిన విచారణ గోప్యంగా జరుగుతున్నట్లు సమాచారం. అకస్మాత్తుగా డ్రగ్స్ దందాలోకి వచ్చి ఉండడని సినీ ప్రొడ్యుసర్‌గా ఎదగడం వెనుక ఇతను చేసిన అక్రమాలు ఏమున్నాయో..? ఎలాంటి వ్యక్తులు ఇతనికి సహకరించారో ..? ఇతను ఎవరి కోసం ఖమ్మం రాకపోకలు సాగించాడో అనే కోణంలో హైదరాబాద్ స్థాయి అధికారులు కూపి లాగుతున్నట్లు సమాచారం. ఆయనతో అంటకాగి, అతను చెప్పింది చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్లు తెలుస్తుంది. ఇన్ని రోజులు ఒలకబోసిన పెద్దరికం ఈ దెబ్బకు భూ స్థాపితం అయ్యి.. తాము తీసుకున్న గోతిలో పడతామని భావించి ఆందోళన చెందుతు న్నారట. కాపాడమని ఎవరిని అడగాలి .. ఈ వ్యవహారంలో ఎవరు కాపాడుతారో తెలియక టెన్షన్ పడుతున్నారు. తాజా పరిణామాలతో కేపి చౌదరి సన్నిహితులు, అనేక మంది ప్రముఖులు తలలు పట్టుకుంటున్నారు.

# అంతర్రాష్ట్ర చెక్ పోస్టును తనిఖీ చేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

**నారాయణపేట**

తెలంగాణ - కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రోహిబిషన్ ఉ ఎక్సైజ్ అధ్వర్యంలో ఉన్న కృష్ణ చెక్ పోస్ట్ ను మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేసారుప్రోహిబిషన్ ఉ ఎక్సైజ్, రవాణా శాఖ అధికారులతో కలిసి అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లోని చెక్ పోస్ట్ ల వద్ద మరింత భద్రత, తగినంత సిబ్బందిని నియమించాలనీ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు.

. మంత్రి మాట్లాడుతూ అంతరాష్ట్ర సరిహద్దు లోని ప్రోహిబిషన్ ఉ ఎక్సైజ్ అధ్వర్యంలో ఉన్న చెక్ పోస్ట్ లను మరింత పటిష్టం చేస్తున్నాం. ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ పై ఉక్కు పాదం మోపాలి. ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి సరఫరా అవుతున్న మద్యం సురక్షితం కాదు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా సరఫరా చేస్తున్న దళారుల వలలో పడొద్దనిఅన్నారు. ఈ తనిఖీ లో




ప్రోహిబిషన్ ఉ ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో తగినంత సిబ్బంది లేకపోవడంతో పాటు ఉన్న సిబ్బంది నిర్లక్యంగా వ్యవహరించడాన్ని గమనించిన మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ స్థానిక సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనంతరం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తో మంత్రి సెల్ ఫోన్ లో మాట్లాడి చెక్ పోస్ట్ లో తగినంత సిబ్బంది ని నియమించాలని ఆదేశించారు. అనంతరం, రాయచూరు నుంచి మక్తల్ వైపు వస్తున్న పలు వాహనాలను మంత్రి స్వయంగా తనిఖీ చేశారు. అనుమానం వచ్చిన వాహనాలను ఆపాలని, తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశిం చారు. ఇలాంటి పొరపాటు మరోసారి పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని ప్రోహిబిషన్ ఉ ఎక్సైజ్ శాఖ అధికారులను రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# త్యాగధనులు రాహుల్ గాంధీ కుటుంబ సభ్యులు

**కమాన్ పూర్**

త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు.రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు మాట్లాడుతూ ఈ దేశం కోసం త్యాగం చేసినటువంటి కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని వారి తాత జవహర్లాల్ నెహ్రూ ఈ దేశ స్వాతంత్రం కోసం 13 సంవత్సరాలు జైలు జీవితం అనుభవించారని వారి నానమ్మ గరీబి హటావో నినాదం తోటి దేశంలో అట్టడుగు ప్రజలకు న్యాయం చేసి బుల్లెట్ల వర్షానికి బలైపోయిందని వారి తండ్రి రాజీవ్ గాంధీ ఈ దేశ భద్రతలు రాజీ పడకపోవడంతో ముక్కలు ముక్కలుగా చేయబడ్డారని వారి తల్లి సోనియా గాంధీ దేశంలో అత్యున్నత పదమైన ప్రధాని పదవిని సైతం త్యాగం చేశారని త్యాగం అనే పదం కాంగ్రెస్ పార్టీకి పర్యాయపదంగా ఉందని ఈనాడు అనుభవిస్తున్న ఈ తెలంగాణ కూడా ఆనాడు సోనియా గాంధీ గారు మానవతా హృదయంతో ఈ ప్రాంతానికి కానుకగా ఇచ్చిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్ మైనార్టీ నాయకులు సాగి శ్రీధర్ రావు ఎండి అప్సర్ మాజీ కోఆప్షన్ అబ్దుల్ రఫీ అదువాల చంద్రయ్య పిడుగు నరసయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం శ్రీనివాస్ ఇరువురాల శేఖర్ బొంగోని సదన్న యాదగిరి రాజన్న ఇరుగురాల శేఖర్ గడ్డం శీను సయ్యద్ ఇక్బాల్ నగునూరి నరసయ్య పిట్టల శంకర్ చింతపండు మధు కుక్క రవి ఎండి ముస్తాక్ కొంచెం సదయ్య ఆకుల మల్లేష్ బత్తిని రాధాకృష్ణ గర్రెపల్లి వెంకన్న కలువల ప్రకాష్ భోగి రమేష్ బుర్ర సత్యం దాసరి పల్లె రాజేష్ గుంజపడుగు రవి ఎండి హైమద్ చిప్పకుర్తి కనకయ్య చాట్ల రాయమల్లు నల్లూరి శంకర్ మట్ట నరసయ్య తొగరి రాజయ్య టూర్ల కనకయ్య ఎండి తాజ్ బొజ్జ సతీష్ మామిడి రాజు అనే చిన్న రవి చొప్పరి శ్రీకాంత్ ఎజ్జ గంగయ్య చిగురు మొండయ్య ఇరువురాల కుమార్ మాతంగి సదానందం కుమ్మరి సాయి జనగాం శేఖర్ బోయిన సాయి భూసా ఎర్ర మల్లయ్య జంగా పెల్లి ఎర్రన్న ఆకుల రామచందర్ చెన్నోజు రాజయ్య మార్క పరిషరాం ఎరుకల శ్రీహరి బొంగోని వీరేష్ పోల్ దాసరి మదనయ్య పొన్నం కొమురయ్య బుర్ర శ్రీకాంత్ మాటూరి నరేష్ జంగిలి శంకర్ వడ్ల రాజయ్య కొలిపాక వెంకన్న బిల్లా వెంకటేష్ బంగారు మహేష్, కూసన రవి గడ్డం వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఉన్నారు

# 25 కోట్ల రూపాయల ఐపి

**ఇప్పటికే రెండుసార్లు ఐ పి పెట్టిన మోసగాడు**

**లబో దిబో మంటున్న బాధితులు**

**బద్వేలు**

బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్లలో. ఓబులేసు అనే వ్యక్తి 25 కోట్ల రూపాయలు మేరకు ఐపి పెట్టి పరారయ్యాడు. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే ఓబులేసు పండుకో రెండుసార్లు ఐ పి పెట్టినట్లు సమాచారం. చిట్టీల వ్యాపారం అంటారు .రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటారు.నాలుగు కార్లు మనేజ్ చేస్తా వుంటారు. తాము పెద్ద పుడుంగు నంటు బజార్ లో పెద్ద బిల్డ్ అప్ లు ఇస్తారు . గొర్రె కసాయి వాడిని నమ్మినట్లు ఈ పిచ్చి జనాలు అలాంటి వారిని నమ్ము తారు. చట్టం లోని కొన్ని లొసుగులను అడ్డం పెట్టుకొని ఇలాంటి దగా కోరులు జనం కొంప ముంచుతున్నరు.ఎం. బల రామి రెడ్డిప్రతినిత్యం ప్రతి నిధి పోరుమామిళ్ళనమ్మితే ఎంతటి వారినైనా మోసం చేసే దగా కోరులు తయారయ్యారు.తాను ఏ స్థాయి లో ఉన్నాను తన కెపాసిటీ ఏమిటి . తనకు వెనకాల వున్న ఆస్తి ఎంత అనేది చూడకుండా అక్క, అత్త ,మామ, అన్న అంటూ నేను చిట్టీలు వేసాను . రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాను అని జనం వద్ద 25 కోట్ల రూపాయలు వసూలు చేసి ఆ జనానికి కుచ్చు టోపీ పెట్టి భారీ ఐ.పి బాంబ్ పేల్చిన ఓ గరాన మోసగాని చరిత్ర ఇది .లక్ష్మి శెట్టి చిన్న ఓబులేసు అనే వ్యక్తి గతం లో గిద్దలూరు ఏరియాలో 2 కోట్లకు ఐ. పి పెట్టీ వచ్చాడు. అనంతరం మైదుకూరు చేరి అక్కడ కూడా 3 కోట్లకు ఐ.పి పెట్టాడు. అక్కడ నుంచి పోరుమామిళ్ళ చేరుకొని చిట్టీల వ్యాపారం చేస్తూ అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా మొదలు పెట్టి 3 కార్లు, మెడలో తాడు లాంటి చైన్ హంగామా శృష్టించాడు . గతం తెలియని పిచ్చి జనాలు ఈడు ఎంత లావు కోటీశ్వరుడు వీడి వెనకాల ఎంత వుందో అని నమ్మి అతనికి చిట్టీలు వేయడమే కాక లక్షలాది రూపాయలు వడ్డీలకు ఇచ్చారు . మానవునికి ఆశ చెడ్డది మూడు రూపాయల వడ్డీ అన్నా ఐదు రూపాయల వడ్డీ అన్నా తమ కాడ లేకపోయినా 1.50 వడ్డీకి తెచ్చుకొని ఇలాంటి దగా కోరులకు 5 రూపాయల వడ్డీకి ఇస్తారు. జనం వీక్నెస్ ను పట్టుకొని వారి వద్ద నుంచి దాదాపు 25 కోట్ల రూపాయలు వసూలు చేసుకొని ఈ రోజు ఐ.పి బాంబ్ పేల్చాడు అంటే బాధితులు ఏమై పోవాలి . కొందరు కూతురు పెళ్లి కోసమో, పిల్లల చదువు కోసమో , ఇల్లు కట్టుకోడానికో , ఒక్క సారిగా మాకు ఒక మొత్తంలో డబ్బులు వస్తుంది అన్న ఉద్దేశంతో రూపాయికి రూపాయి కూడ పెట్టుకొని , ఇలాంటి దగా కోరుల చేతిలో పెట్టి రేపు నా కూతురి పెళ్ళి పరిస్థితి ఏమిటి , మా పిల్లల స్కూల్ ఫీస్ ల పరిస్థితి ఏమిటి , నేను కట్టే ఇల్లు మధ్యలో ఆగి పోతే నా పరిస్థితి ఏమిటి అని ఆత్మ హత్యలకు పాల్పడే వాళ్ళు ఎంతో మంది వున్నారు. ఇలాంటి వారిని కట్టడి చేయడంలో పోలీస్ ల వైఫల్యమా ,చట్టం లోని లోపమా న్యాయ స్థానాల నిర్లక్ష్యమా ? మంది వద్ద వసూలు చేసిన సొమ్మును తన పిల్లలు భార్య అన్న దమ్ముల పేర్లతో ఆస్తులు బాధలయించుకొని ఐ.పి పెడితే సరిపోతుందా. ఈ చిన్న ఓబులేసు ఐ.పి పెట్టేందుకు జగన్నాటక సూత్రధారి ఆయన భార్య , ఆయన అన్న గతం లో మైదుకూరులో , గిద్దలూరులో ఐ.పి పెట్టేందుకు ఆయన భార్య ప్రధాన సూత్రదారి ఎదో తెలుగు సినిమాలో అన్నట్లుగా నాటకం జగన్నాటకం అన్నట్లు ప్రధాన సూత్రదారి ఓబులేసు భార్య ఆయన అన్న వారి ఇరువురిని పోలీసులు ఇంత వరకు ఎందుకు అదుపులోకి తీసుకోలేదు అంటే . ఓబులేసు అనే వ్యక్తి ఐ.పి పెట్టకముందే పోలీస్ లకు భారీగా ముడుపులు చెల్లించి వెళ్లినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే ఈ కేసు విషయం లో పోలీస్ లు సరిగ్గా స్పందించడం లేదని విమర్శలు వస్తు న్నాయి. జనం ఎటు పోతే మాకెం దుకు మాకు రావాల్సిన ముడుపులు మాకు వచ్చాయి కదా ! అనే ఉద్దేశం తో పోలీస్ లు వున్నట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా చట్టం లోని కొన్ని లోటుపాట్లను అడ్డు పెట్టుకొని ఇలాంటి దగా కోరలు రోజు రోజుకు ఇటు పోరుమా మిళ్ల లోను వివిధ పట్టణాలలో చిట్టీల వ్యాపారంతో మొదలు పెట్టి రియల్ ఎస్టేట్ వరకు వెళ్లి ప్రజలకు

# విద్యుత్ చట్టసవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

**శ్రీకాకుళం**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జూన్ 30న సబ్ స్టేషన్ వద్ద ధర్నాల జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి డి .గోవిందరావు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. శ్రీరామ్ మూర్తి సిపిఎం జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు బి. కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్లో విద్యుత్ కరపత్రాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ చార్జీలు ,ట్రూ అప్ చార్జీలు ,కస్టమర్ చార్జిలు పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారం మోపుతుందని విమర్శించారు. 2014 నుండి 2019 వరకు అదనపు ట్రూ ఆఫ్ చార్జీ పేరుతో ఇప్పుడు వసూలు చేయడం ఎంతవరకు న్యాయము అని వారు ప్రశ్నించారు. దీనివలన గతంలో అద్దెకున్న వాళ్ళు వాడుకున్న కరెంటుకు ఇప్పుడు అద్దెకున్నవారు చెల్లించవలసి వస్తుందని వారు ఆరోపించారు. ఇది ప్రస్తుతం అద్దెకు న్న వారిపై అదనపు భారం పడుతుందని అన్నారు. ప్రపంచంలో కరెంటు చార్జీలు తగ్గాయని ఒకనాడు సోలార్ విద్యుత్తుకు యూనిట్ కి 12 రూపాయలు ఉండగా నేడు ఉత్పత్తి ఖర్చు తగ్గి రెండు రూపాయలకే యూనిట్ విద్యుత్ వస్తుందని వారు తెలిపారు. కరెంట్ చార్జీలు తగ్గించవలసింది పోయి కరెంటు చార్జీలుఎందుకు పెంచుతున్నారని వారు ప్రశ్నించారు. పాలకులు కార్పొరేట్ సంస్థలు కుమ్మక్కై రెండు రూపాయలకు కొనవలసిన విద్యుత్తును 10 నుంచి 12 రూపాయలు యూనిట్ విద్యుత్ కొంటున్నారని ఆరోపించారు. ఇటీవలనే హిందూజా కంపెనీకి 1200 కోట్ల రూపాయలు అదనపు చార్జీలు పేరుతో ప్రభుత్వం చెల్లించిందని విమర్శించారు .స్మార్ట్ మీటర్ పేరుతో విద్యుత్ రంగాన్ని మొత్తం ఆదానికి అప్పజెప్తున్నారని వారు విమర్శించారు. స్మార్ట్ మీటరు 13000 చెప్తున్న ఆదానితో అగ్రిమెంట్ చేసుకుని పది సంవత్సరాలు పాటు నెలకు 120 నుండి 150 రూపాయలు వసూలు చేయడానికి కుట్రపన్నుతున్నారని వారు విమర్శించారు. విద్యుత్ రంగంలో రేట్లు పెంచి ఆదాని కార్పొరేట్లకు కట్టబెడు తున్నారని విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విద్యుత్ రంగాన్ని మూడు మొక్కలు చేసిందని ఆ విద్యుత్ సంస్కరణ నేడు వైసిపి ప్రభుత్వం మరి అంత ముందుకు తీసుకెళ్తుందని విమర్శించారు.సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపివేయాలని ,విద్యుత్ రంగా ప్రైవేటీకరణ ప్రభుత్వాలు విరమించాలని, వ్యవసాయం విద్యుత్ మీటర్లు పెట్టొద్దని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గృహ వినియోగ దారులు అందరికీ 100 యూనిట్ల లోపు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని విద్యుత్తు పంపిణీ సంస్థకు ప్రభుత్వం చెల్లించ వలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు .ఆదానితో సహా వివిధ కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న అడ్డుగోలు విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు .2022 కేంద్రం విద్యుత్ చట్టసవరణ బిల్లు ఉపసంహరించు కోవాలని వారి డిమాండ్ చేశారు.

# గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని రిలే దీక్ష

**చొప్పదండి**

మహనీయుల ఆశయాలతో మహనీయుల బాటలో శాంతియుతంగా ముందుకు సాగుతున్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గర్శకుర్తి గ్రామ మండల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష 51వ రోజుకి చేరుకుంది. ఈ



సందర్భంగా రిలే నిరాహారదీక్ష కు గర్శకుర్తి గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోమవారం మద్దతు తెలిపారు.

# గవర్నర్ కోట భర్తీకి సర్కార్ మీన మేషాలు

**హైదరాబాద్ :**

తెలంగాణ రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య గ్యాప్ అంతకంతకూ పెరుగుతోందే తప్ప ఏ మాత్రం సెట్ అవుతున్న సూచనలు కనిపించడం లేదు. పెండింగ్ బిల్లులకు ఆమోద ముద్ర కోసం ఏకంగా సుప్రీం కోర్ట్ తలుపుతట్టాల్సి రావడంపై ఇప్పటికీ రగిలిపోతున్నాయట ప్రగతి భవన్ వర్గాలు. అంతకు ముందు, ఆ తర్వాత కూడా రెండు పవర్ సెంటర్స్ మధ్య మాటల తూటాలు పేలుతూనే ఉన్నాయి. ఎవరికి అవకాశం వచ్చినప్పుడు వారు ట్రిగ్గర్ నొక్కుతూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లోనే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఆశావహులు నలిగిపోతున్నారట. గవర్నర్ కోటాలోని రెండు ఓఒఅ స్థానాలు మే చివర్లో ఖాళీ అయ్యాయి. మామూలుగా అయితే? ఏ ప్రభుత్వమైనా ఆ సీట్లను ఇన్నాళ్ళు ఖాళీగా ఉంచదు. రాజకీయ అవసరాలు, ఆశావహుల నుంచి వచ్చే వత్తిళ్ళతో ఖాళీ అవక ముందే కొత్త అభ్యర్థుల ఎంపిక జరిగిపోతుంది. కానీ? ఈసారి మాత్రం తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉంది. రాజ్‌భవన్‌తో పెరిగిన గ్యాప్ దృష్ట్యా తాము ఎంపిక చేసిన అభ్యర్థులకు గవర్నర్ ఆమోద ముద్ర వేస్తారో, లేదోనన్న అనుమానం ప్రభుత్వ పెద్దల్ని వెంటాడుతోందట. అందుకే మీన మేషాలు లెక్కిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. సాధారణంగా.. ఎంపిక చేసిన అభ్యర్థులకు కేబినెట్ మీటింగ్‌లో ఆమోద ముద్ర వేసి తర్వాత గవర్నర్‌కు పంపుతారు. అయితే ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో అసలు ఎమ్మెల్సీల ప్రస్తావనే రాలేదట. అనుమానాలు ఉంటే ఉన్నాయిగానీ? రెండు పదవులు ఖాళీ అయి ఇన్నాళ్ళయినా?ప్రభుత్వం ఇంత తాత్సారం చేయడం ఏంటని చేతులు నలుపుకుంటున్నారట ఆశావహులు.రాజ్ భవన్? ప్రగతి భవన్ మధ్య సంబంధాలు బాగా ఉన్నంత కాలం ఈ వ్యవహారమంతా గ్లాసులోని మంచినీళ్ళు తాగినంత తేలిగ్గా జరిగిపోయింది. గవర్నర్ కోటాలో ఒక పేరును కేసీఅర్ క్యాబినెట్ ప్రతిపాదించడం?ఆ పేరుకు రాజ్‌భవన్‌లో స్టాంప్ వేయడం చకచకా జరిగిపోయేవి. కానీ? ఇప్పుడు రెండు అధికార కేంద్రాల మధ్య అంతరం పెరిగిపోయి అనుమానాలు, భయాలు ఎక్కువ అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో తాము ఎవరి పేరు ప్రతిపాదిస్తే.. గవర్నర్ ఏ రూపంలో అభ్యంతరం చెబుతారోనన్న ఆందోళన ప్రభుత్వ వర్గాల్లో ఉందన్న ప్రచారం జరుగుతోంది. పార్టీ నేతలు, సానుభూతి పరులను ప్రతిపాదించిన తరువాత అట్నుంచి రెడ్ సిగ్నల్ పడితే అనంతర పరిణామాలు ఎలా మారతాయోనని చర్చిస్తున్నారట గులాబీ పార్టీ అగ్రనాయకులు. ఒకవేళ తేడాపడితే? లేని సమస్యను కొని తెచ్చుకున్నట్టు అవుతుందన్న అభిప్రాయం బీఆర్ఎస్ వర్గాల్లో ఉందట. అందుకే ఏ మాత్రం తొందరపడకుండా? గవర్నర్ కోటా ఓఒఅల భర్తీ విషయంలో ఆచితూచి అడుగులు వేయాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల హీట్ రోజు రోజుకు పెరుగుతున్న పరిస్థితుల్లో? ఆ రెండు ఎమ్మెల్సీ సీట్ల భర్తీ విషయంలో బీఆర్ఎస్ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి అన్ని వర్గాల్లో పెరుగుతోంది.

# నియోజకవర్గంలో కొనసాగుతున్న మట్టి యుద్ధాలు

### నిన్న కుంటముక్కల,నేడు చిన నందిగామ

**విజయవాడ**

కృష్ణ జిల్లా జి.కొండూరు మండలం చిన నందిగామలో అనుమతులకు మించి మట్టి అక్రమంగా ఎందుకు త్రవ్వుతున్నారంటూ గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ ఆందోళనకు దిగారు. గ్రామస్తులతో కలిసి ప్రశ్నించడానికి మట్టి త్రవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి సర్పంచ్ వెళ్లారు. విషయం తెలుసుకుని నిర్వహకులుమట్టి త్రవ్వకాలు నిలిపేసారు. నియమాల ప్రకారం అడుగుకు త్రవ్వడానికి లేకున్నా అనుమతులు మీరి సుమారు నాలుగు అడుగులకు పైగా చెరువులో మట్టి త్రవ్వేసి ఇటుక బట్టీలకు తరలించిన వైనం బయటపడింది. వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకుని ముందుగానే కొన్ని పొలాల్లో మట్టి డంప్ లు పెట్టారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. వైసీపీ నాయకుల అండదండలతో ఇష్టా రాజ్యంగా మట్టి అమ్ముకుంటు న్నారంటూ గ్రామస్థులు ఆరోపించారు. అధికారులు చోద్యం చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా మట్టి తరలిస్తే ఆందోళన బాట పడతామని చిన నందిగామ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ హెచ్చరించారు.

# ఎంపి సోయం బాపూరావు వివాదస్పద వ్యాఖ్యలు

**అదిలాబాద్**

ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.. మొన్న జరిగిన బిజెపి అంతర్గత సమావేశంలో కార్యకర్తలతో మాట్లాడిన ఎంపి సొయం బాబు రావు ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి మాట్లాడడం వివాదాస్పదమవుతుంది.. తను ఎంపీగా ఉండి ఇల్లు లేకపోవడంతో అదిలాబాదులో ఇల్లు నిర్మాణం చేపట్టానని, దానికి అవసరమైన డబ్బు కోసం ఎంపీ లాడ్స్ నిధుల్లో నుంచి కొంత వాడుకున్నానని .. అదేవిధంగా కొడుకు పెళ్లి కూడా చేశానని అందుకు అవసరమైన డబ్బుల కోసమైతే వీటిని వాడానని సమర్థించుకునే ప్రయత్నం చేశాడు.. కొందరు నాయకులు తనపై ఆరోపిస్తున్నట్టుగా నేను డబ్బు వృధా చేయలేదని అవసరం కోసమే కొంత మొత్తం వాడుకున్నానని సమర్థించుకునే ప్రయత్నం చేయడం వివాదాస్పదం అవుతుంది.. ఏ నాయకుడు కూడా ఇంత ఓపెన్ గా చెప్పడని తాను మాత్రం ఏదైనా నిర్మొహమాటంగా మాట్లాడేస్తానని కార్యకర్తలతో మాట్లాడిన మాటలు ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్ గా మారాయి

# అవును అవినీతి పెరిగిపోయింది

### కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు

**జనగాం :**

బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రాత్రి మీడియాతో తన నివాసంలో మాట్లాడిన ఆయన.. స్టేషన్ ఘన్‌పూర్‌లో అవినీతి పెరిగిందని కామెంట్స్ చేశారు. ఈ వ్యాఖ్యలతో ఒక్కసారిగా కడియం హాట్ టాపిక్ అయ్యారు. ' మీరిచ్చిన (ప్రజలు) ఖడ్గంతో ఆ అవినీతిని అంతమొందిస్తాను. నిఖార్సైన, నిజాయితీ, మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్నా. గతంలో మంత్రిగా ఉన్నప్పుడే ధర్మసాగర్, జాఫర్‌ఘడ్,స్టేషన్ ఘనపూర్‌లో తండాలకు రోడ్లు వేసుకున్నాం. ఇప్పటికీ అనేక తండాలలో రోడ్లు లేకపోతే, 11 కోట్లతో రోడ్లకు మంజూరు చేయించాను. రాబోయే రోజుల్లో నియోజవర్గంలోని ప్రతి తండాను అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని హామీ ఇస్తున్నాను. మీ (ప్రజలు) ఆశీర్వాదం నాపై ఉండాలి. స్టేషన్ ఘనపూర్‌లో బంజారా భవన్‌తో పాటు, సేవలాల్ భవన్ కూడా నిర్మిస్తాం. స్టేషన్ ఘనపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆశీర్వదించి అవకాశం ఇచ్చినప్పుడు ప్రజల అభివృద్ధికి కృషి చేయాలి.. కానీ డబ్బులు దండుకోకూడదు. 10 సంత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణకు ఒరగబెట్టింది ఏమీలేదు. తెలంగాణపై కాంగ్రెస్, బీజేపీలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. సన్నాసుల, దద్దమ్మల మాటలు విని మోసపోవద్దు' అని కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు.



ఈ మాటల వెనుక..?

వాస్తవానికి కడియం శ్రీహరికి.. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్యకు అస్సలు పడట్లేదు. ఈ ఇద్దరి మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనేంతలా పరిస్థితులున్నాయి. ఇద్దరూ ఒకే పార్టీకి చెందిన వారైనప్పటికీ ఒకరిపై ఒకరు తీవ్ర వ్యాఖ్యలు చేసుకోవడం, సవాళ్లు చేసుకోవడం సంచలనమైంది. అయితే ఇప్పుడు ఏకంగా.. స్టేషన్ ఘన్‌పూర్‌లో అవినీతి పెరిగిపోయిందని మీడియా ముందే వ్యాఖ్యానించడం గమనార్హం. అంతేకాదు.. ఈ ఎమ్మెల్యే అభివృద్ధి చేసిందేమీ లేదని.. తాను మంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి జరిగిందని పరోక్షంగా కడియం వ్యాఖ్యానించారు. తన హయాంలో ఏమేం అభివృద్ధి చేశానో కూడా చెప్పుకొచ్చారాయన. ఇవన్నీ ఒక ఎత్తయితే.. రాబోయే రోజుల్లో తనను ఆశీర్వదించాలని ప్రజలను కడియం రిక్వెస్ట్ చేయడం ఇవన్నీ చూస్తుంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి రాజయ్యను కాదని.. కడియంకే టికెట్ ఇస్తారని స్పష్టంగా అర్థమవుతోంది. అయితే రాజయ్యపై లెక్కలేనన్ని ఆరోపణలు ఉన్నాయన్న విషయం అందరికీ తెలిసిందే. అంతేకాదు.. ఆ మధ్య గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి.. వేరే పార్టీలోకి జంప్ అవుతారని కూడా వార్తలొచ్చాయి.

**ఓహో ఇందుకేనా..?**

ఇదిలా ఉంటే.. ఇప్పటికే సీఎం కేసీఆర్ 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రహస్య సర్వేలు చేయించి మరీ ఎమ్మెల్యేల జాబితాను రెడీ చేశారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే జులై-15న 80 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను రిలీజ్ చేయడానికి కేసీఆర్ సన్నాహాలు చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు చెప్పుకంటున్నాయి. అయితే మిగిలిన 39 స్థానాల్లో పొత్తులో సర్దుబాటు, కొందరు సిట్టింగ్‌లను మార్చడం లాంటివి జరుగుతాయని తెలుస్తోంది. కేసీఆర్ చేయించిన సర్వేలు 40-45 శాతం వరకూ మార్కులు పడిన సిట్టింగ్‌లో ఈసారి కూడా టికెట్ ఇవ్వడానికి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని విశ్వసనీయవర్గాల సమాచారం. పాస్ మార్కులు పడినప్పటికీ ఈసారి టికెట్ ఇచ్చే పరిస్థితే లేదని గులాబీ బాస్ తేల్చి చెప్పేయబోతున్నారట. బహుశా ఆ టికెట్ ఇవ్వని జాబితాలో రాజయ్య పేరు కూడా ఉందేమోనని.. అందుకే ఆ విషయం తెలుసుకున్న కడియం ఇలా కామెంట్స్ చేస్తున్నారని నియోజకవర్గంలో కార్యకర్తలు, అభిమానులు చెప్పుకుంటున్నారు.. ఫైనల్‌గా ఏం జరుగుతుందో చూడాలి మరి.

# దమ్ముడటే నాపై పోటీ చేయి

### పవన్ కు ద్వారపూడి సవాల్

**కాకినాడ**

పవన్ కళ్యాణ్ నా నియోజకవర్గం లో మీటింగ్ పెట్టలేక రూరల్ లో మీటింగ్ పెట్టాడు. పవన్ కళ్యాణ్ పార్టీ ఎందుకు పెట్టాడో తెలుసా. చంద్రబాబు నాయుడుకి తొత్తుగా అధికారం కట్టబెట్టడం కోసమేనని ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి ఏమి తెలుసు. నన్ను నమ్ముకున్న వాళ్లు ఇప్పటికీ నాతో వున్నారు. నా నువ్వు ప్యాకేజీ కుదరక నెల తిరగుండానే మళ్ళీ నన్ను సీఎం ను చేయండి అంటూ మతి తప్పి మాట్లాడుతున్నావు.

నేను రౌడీ నీ అయితే కాకినాడ ప్రజలు రెండు సార్లు నన్ను ఎమ్మెల్యే ను చేశారు. నేనూ ఏ రోజు తుపాకీ పట్టుకుని రోడ్లు మీద రౌడీ గా తిరగ లేదు. నీ కోరిక తీరాలంటే సినిమా లో మాత్రమే నీకు సాధ్యం అవుతుంది. మా కుటుంబం గురించి తప్పు గా మాట్లాడు తున్నావు. నేను అసలు తాగను నేను చాలా మర్యాద పూర్వకంగా పెరిగిన కుటుంబం లో పెరిగాను. పోర్టు వివరాలూ నీకు ఏమి తెలుసు. పూర్తి వివరాలూ తెలుసు కోఅని సూచించారు. ఎగుమతులు దిగుమతులు అక్రమార్జన అంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నావు. పిచ్చి పిచ్చిగా మాట్లాడకు. హాలిడే ట్రిప్కు వచ్చావు ఎంజాయ్ చేయని అన్నారు. నిజాలు తెలుసుకో బ్యానర్ లు కట్టనివ్వడం లేదు అంటున్నావు నేను తలుచూ కుంటే ఒక్క బ్యానర్ కూడ కట్టుకొలేవు. కుంభాభీషేకం భూమి లాక్కున్నారు అంటున్నావు. రా చూపిస్తా అక్కడ ప్రజలు స్వచ్చందంగా ఇచ్చారు. సీబీఎన్ కు వయసు ఐపోంది అందుకే ఆయనకు లాస్ట్ ఎలక్షన్. పాకేజ్ ఇచ్చే వాడు ఉండడు అనీ మనో నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నావు.

రా బోయే రోజుల్లో నన్ను ఓడిస్తా అంటున్నావు. నీకు దమ్ముంటే ఇక్కడి నుంచే పోటీ చేసి నన్ను ఢీకొను. ఒక్కరికి సీటు ప్రకటించే సత్తా లేని నువ్వు నాకు పోటీనా అని ప్రశ్నించారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యూటీని చట్ట ప్రకారం అమలు చేయాలి

### సిఐటియు డిమాండ్

**శ్రీకాకుళం**

పి.ఎ.సి.యస్ లలో 50% వాటాలను ప్రైవేట్ వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ మరియు రైతు భరోసా కేంద్రాలను పి.ఎ.సి. యస్ లలో విలీనం చేస్తూ 1964 చట్టానికి చేసిన సవరణ రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు సహకార సంఘాల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి రంగనాథ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ మోహన్ రావు బి రామారావు డిమాండ్ చేశారు. సహకార సంఘ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట పిఎసిఎస్ ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.ఓ. 90 ప్రకారం వేతనాలను ఇతర బెనిఫిట్లను వెంటనే అమలు చేయాలని, 01-04-2016 నుండి మోనటరి బెనిఫిట్స్ చెల్లించాలి మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యూటీని చట్ట ప్రకారం అమలు పరచాలని డిమాండ్‌చేశారు.ఏప్రియల్1, 2019 నాటి వేతన సవరణ వెంటనే అమలు

చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర సహకార బ్యాంకు జిల్లా కేంద్ర బ్యాంకులు కలసి డిస్ట్రిక్ట్ లెవెల్ సపోర్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు జీవో 36 లో ఉదహరించిన డి.ఎ పద్ధతిని మా త్రమే అనుసరించి ఆప్కాబ్ మార్గ దర్శకాలలో ఇచ్చిన 24.90% ను వెంటనే సవరించాలి ధాన్యం సేకరణలో ఇబ్బందులను తొలగించాలి.జి.ఓ. 36 లో పేర్కొన్న ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి 62 సంవత్సరములకు పదవీ విరమణ వయస్సు పెంపుకు ఆదేశాలు విడుదల చేయాలి.

సహకార సంఘాలలోని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి. సీఈవో ఖాళీలను క్రింది సిబ్బందిచే నియమించాలి. ది. 01-03-2019 తరువాత నుండి సహకార సంఘాలలో పనిచేయునున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలి. సహకార శాఖ కమిషనర్ మరియు రిజిస్ట్రార్ వారు ఇచ్చిన ది. 1-6-2022 ఆదేశాల ప్రకారం 2012-13 నుండి సంఘాల షేరు ధనంపై ఆరు శాతం డివిడెండ్ లేదా వడ్డీ తక్షణమే చెల్లించాలి.

2010-13 సంవత్సరముల మధ్య కాలంలో రైతులకు ఇచ్చిన 6శాతం 4% వడ్డీ రాయితీ ఇప్పుడు సహకార సంఘాల పేర కొన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు అప్పుగా రాయడం చట్టబద్ధత కాదు. ఈ ప్రక్రియకు బ్యాంకులు వెంటనే ఉపసంహరించుకొని తిరిగి ఎంట్రీలు పాస్ చేయాలని డిమాండ్ చేశారు.డిసిసిబి అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండు మురళి , రమేష్ ధర్నా కార్యక్రమానికి హాజరై మద్దతు తెలియజేశారు. ధర్నా అనంతరం డిసిసిబి సీఈవో డి. వరప్రసాద్ రావుకి యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ. ఏ లక్ష్మీనారాయణ ట్రెజరర్ బి సన్యాసిరావు కన్వీనర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పిఎస్ దాసు ,వైస్ ప్రెసిడెంట్ ఏ జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది మంచి వాతావరణం

**హైదరాబాద్**

భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు. మంచి వాతావరణమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు అయన హరితహారం కార్యక్రమంలో భాగంగా మారెడ్ పల్లి లోని పార్క్ లో మొక్కలు నాటానే. తరువాత పద్మారావు నగర్ లోని చిదానందం కాలనీలో దశాబ్ది పార్క్ ను ప్రారంచార. మంత్రి మాట్లాడుతూ ఈ ఒక్క రోజే నగరంలో 60 దశాబ్ది పార్క్ ల ప్రారంభం అయ్యాయి. పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలి. ముఖ్యమంత్రి ప్రత్యేక పర్యవేక్షణ, కృషితో చేపట్టిన హరితహారం తో రాష్ట్రంలో పచ్చదనం పెరిగింది.

పల్లె ప్రకృతి వనాలు, పట్టణాలలో పార్క్ ల నిర్మాణం, రహదారుల వెంట మొక్కల పెంపకం చేపట్టడం జరిగింది. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పరిరక్షించాలని మంత్రి అన్నారు.

# ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఆన్నం లావణ్య

**కోరుట్ల**

ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ ఆన్నం లావణ్య -ఆనిల్ ఆన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలులో భాగంగా సోమవారం కోరుట్ల మునిసిపాలిటీ లో తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా



పట్టణంలోని వెంకట సాయి నగర్ కాలనీ లో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య -ఆనిల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు ఉపయోగపడతాయని,పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని కొరారు

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కమిషనర్ ఎండి అయాజ్, డిప్యూటీ ఈఈ అభినయ్, మేనేజర్ శ్రీనివాస్,ఆర్వోబీ తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్లు , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**మందమరి**



పట్టణంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు కార్యక్రమాన్ని మందమర్రి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేయడం జరిగింది సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ పిసిసి మెంబర్ నూకల రమేష్ లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఏదైతే భారత్ చోడో యాత్ర నిర్వహించడం జరిగిందో ఆ యాత్ర ద్వారా ఈ దేశంలో ఉన్న సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు చేరువ అవ్వడం జరిగింది దాదాపు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగింది రాహుల్ గాంధీ కి జనంలో పేరు ప్రఖ్యాతలు పెరిగే సరికి కొన్ని దుష్ట రాజకీయ శక్తులు రాహుల్ గాంధీ గారిని విమర్శిస్తూ రాహుల్ గాంధీ మీద కేసులు పెట్టడం జరిగింది. మీరు ఎన్ని చేసినా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో ఇటు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి హోదాలో చూస్తామని మళ్లీ పుట్టినరోజు వేడుకలు ప్రధానమంత్రి హోదాలో చేసుకోవడం ఖాయం అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ పుల్లూరి లక్ష్మణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జమీల్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని సీనియర్ నాయకులు పిండి ఐలయ్య ఎండి సుకూర్ యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కనకంరాజు చోటే మియా వడ్లూరి సునీల్ కుమార్ రేవెల్లి శ్రీకాంత్ చేగొండ శంకరయ్య బోయినపల్లి రమేష్ రాధా స్వరూప శారద భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కోమటిరెడ్డి భేటీ

**న్యూఢిల్లీ**



కేంద్ర రవాణాశాఖ మంత్రి నితీన్ గడ్కరీ తో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ సమస్యల గురించి ఇద్దరి మధ్య చర్చ జరిగింది. నియోజకవర్గ సమస్యలను గడ్కరీకి వివరించారు కోమటిరెడ్డి. వెంకట్ రెడ్డి చెప్పిన విషయాలన్నింటినీ కేంద్రమంత్రి సావధానంగా విన్నారు. హైదరాబాద్-విజయవాడను కలిపే జాతీయ రహదారి 65ని 6 లేన్లుగా మార్చాలని గడ్కరీని కోరారు వెంకట్ రెడ్డి. గుర్తించబడిన 17 బ్లాక్ స్పాట్ ల మరమ్మతు పనులను యుద్ధప్రాతి పదికన వేగవంతం చేయాలని అభ్యర్థించారు. జాతీయ రహదారి 65పై వాహనాల రద్దీ బాగా పెరిగింది. దానివల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని మూడేళ్లుగా ప్రధాని మోడీ గారిని, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసి పలుమార్లు వినతిపత్రాలు అందించారు కోమటిరెడ్డి. జాతీయ రహదారి 65ను 6 లేన్లుగా మార్చే పనులను రాబోయే 2 నెలల్లోగా ప్రారంభిస్తామని.. ఈ సందర్భంగా గడ్కరీ హామీ ఇచ్చారు. బ్లాక్ స్పాట్స్ మరమ్మతు పనులు కూడా వేగవంతం చేస్తామని ఇప్పటికే టెండర్లకు పిలిచినట్లు చెప్పారు..

# పవన్ కు చంద్రబాబునుంచే ముప్పు

**నరసాపురం**

తనకు ప్రాణహాని ఉందంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ మంత్రి కొట్టు సత్యనారాయణ స్పందించారు. ఆ ముప్పు చంద్రబాబు నుంచే ఉందని పవన్ గ్రహించాలని మంత్రి అన్నారు. తమ్ముడూ పవన్ కల్యాణ్... చంద్రబాబుపై ఓ కన్నేసి ఉంచు అని చెప్పారు. చంద్రబాబును జాగ్రత్తగా ఓ కంట కనిపెట్టుకుంటూ ఉండు అని సూచించారు. వంగవీటి మోహనరంగా హత్యకు పన్నాగం పన్నిన వారిలో చంద్రబాబు హస్తం కూడా ఉందని చెప్పారు. పవన్ కు ఏదైనా జరిగితే ఆ నెపాన్ని వైసీపీపైకి నెట్టేసి, రాజకీయంగా లబ్ధి పొందేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.స్థిరత్వం లేని మాటలతో చులకన కావొద్దని చెప్పారు. మహానాడు ఫ్లాప్ కావడంతో కాపు సామాజికవర్గ ఓట్ల కోసం పవన్ ను చంద్రబాబు పావుగా వాడుకుంటున్నారని విమర్శించారు. సొంతంగా పార్టీ పెట్టుకున్న పవన్ కల్యాణ్ కు దమ్ముంటే మొత్తం 175 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాలని సవాల్ విసిరారు.

# రాహుల్ గాంధీకి షర్మిల విషెస్

**హైదరాబాద్:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 53 ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఆయన బర్త్‌డే సందర్భంగా చాలా మంది ప్రముఖులు, పార్టీ శ్రేణులు విషెస్ చెబుతున్నారు. అయితే వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల చెప్పడం అందర్నీ ఆశ్చర్యపరిచింది.రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత కాంగ్రెస్ అధినాయకత్వానికి, వైఎస్ కుటుంబానికి మధ్య చాలా పెద్ద గ్యాప్ వచ్చింది. అప్పట్లో జగన్ ఓదార్పు యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తిరగబడితే జైల్లో కూడా పెట్టించారని వైఎస్ ఫ్యామిలీ ప్రచారం చేసింది. అప్పటి నుంచి ఆ ఫ్యామిలీ నుంచి ఎవరూ కాంగ్రెస్ అధినాయకత్వం పేరు వింటేనే విమర్శలు అందుకుంటారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పరిస్థితులు మారిపోయాయి. వైఎస్ జగన్‌కు షర్మిలకు మధ్య విభేదాలు వచ్చాయి. దీంతో షర్మిల తెలంగాణలో వైఎస్ఆర్ తెలంగాణ పేరుతో పార్టీ పెట్టుకున్నారు. ఏపీలో జగన్ అనుసరించిన వ్యూహాన్నే షర్మిల కూడా తెలంగాణలో ఫాలో అయ్యారు. పార్టీ పెట్టుకున్నప్పటి నుంచి తాను రాజన్న బిడ్డనని... ఆయన పాలన మరోసారి రావాలంటే తనను గెలిపించాలని చెప్పుకుంటూ వచ్చారు. అయితే అదే ఏపీలో విజయవంతమైన ఫార్ములా తెలంగాణలో ఆకట్టుకోలేకపోయింది. సభలు, సమావేశాలు, ధర్నాలు, పాదయాత్రలు చేస్తున్నప్పటికీ పార్టీ ప్రజల్లోకి దూసుకెళ్లలేక పోయింది. షర్మిల తప్పిస్తే పేరున్న నాయకులు ఒక్కరంటే ఒక్కరు కూడా లేకుండా పోయారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ తన మార్క్ రాజకీయంతో షర్మిల వార్తల్లో ఉంటున్నారు. పార్టీని అధికారంలోకి తీసుకొస్తా నంటూ చెబుతూనే ఉన్నారు. అయితే ఈక్రమంలోనే కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారనే వార్తలు గుప్పుమంటున్నాయి. కర్ణాటకలో ఆ పార్టీ విజయం సాధించిన తర్వాత అధి నాయకత్వం ఆమెతో స్వయంగా మాట్లాడిందన్న వార్తలు బలంగానే వినిపిస్తు న్నాయి. ఈ పుకార్లు నడుస్తున్న టైంలోనే కర్ణాటకలో కాంగ్రెస్ విజయానికి వెన్నుదన్నుగా ఉన్న డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో ఆమె సమావేశమయ్యారు. దీంతో ఏదో జరుగుతుందన్న అనుమానం అందరిలో కలిగింది. ఓ సందర్భంగా ప్రెస్‌మీట్ పెట్టిన షర్మిల కాంగ్రెస్‌లో కలిసి నడుస్తానన్న వార్తలు కొట్టిపారేశారు. తాను వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తానంటూ కుండబద్దలు కొట్టారు. ఆమె ఎన్నిసార్లు ఈ విషయాన్ని చెబుతున్నా పుకార్లు మాత్రం ఆగడం లేదు. రెండు రోజుల క్రితం కూడా డీకే శివకుమార్‌తో భేటీ అయిన ఫొటోలు బయటకు వచ్చాయి. ఇవాళ రాహుల్ బర్త్‌డే సందర్భంగా విషెస్ చెప్పడంతో ఆ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ట్విట్టర్ వేదికగా రాహుల్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన షర్మిల... ఈ రోజు మీకు సంతోషకరమైన రోజు కావాలని ఆకాంక్షించారు. పట్టుదల, సహనంతో నిత్యం ప్రజలకు స్ఫూర్తివతంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది మంచి ఆరోగ్యం, ఆనందంతోపాటు మరెన్నే గొప్ప విజయాలు సాధించాలని విష్ చేశారు. డీకే శివకుమార్ ద్వారా షర్మిలతో ప్రియాంక రాయబారం నడిపారని... కాంగ్రెస్, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనం ఖాయమనే వార్తలు సోషల్ మీడియాలో రోజూ తిరుగుతున్నాయి. ఇప్పుడు రాహుల్‌కు కొత్తగా శుభాకాంక్షలు చెప్పడంతో ఆ పుకార్ల సృష్టించే వారికి మరింత అవకాశం ఇచ్చారు షర్మిల. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ఆమెను ఏపీకి తీసుకెళ్లారని... తెలంగాణలో కలిసి పోటీ చేసిన ఆమెను ఏపీకి పరిమితం చేస్తారనే ప్రచారం కూడా ఉంది.

# డిగ్రీ స్టూడెంట్ బలవన్మరణం

**నిజామాబాద్ :**

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె ఉంటున్న హాస్టల్ లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడటం కలకలం రేపింది. గోలి రక్షిత అనే విద్యార్థిని స్థానికంగా ఉన్న నరేంద్ర డిగ్రీ కళాశాలలో రక్షిత డిగ్రీ మూడో సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో రక్షిత.. పట్టణంలోని ఎస్సీ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ క్లాసులకు హాజరవుతోంది.. ఏమైందో ఏమో తెలియదు కానీ.. రక్షిత ఉరివేసుకుని బలన్మరణానికి పాల్పడింది. హాస్టల్ రూం నుంచి బయటకు రాకపోవడంతో.. హాస్టల్ సిబ్బంది చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన పోలీసులు.. వివరాలను సేకరించారు. అనంతరం పోస్టు మార్టం నిమిత్తం.. మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే, విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని.. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.కాగా.. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. రక్షిత మరణానికి కారణం ఏంటీ..? ఎందుకిలా చేసుకుని ఉంటుంది.. ఆమె ఫ్రెండ్స్ ను ఆరా తీస్తున్నారు.

# రాష్ట్రాన్ని దివాళా తీయించిన కేసీఆర్

**నకిరేకల్**

పందికొక్కుల్లాగా ప్రజల సంపదను బిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేస్తున్నారు. దొరల ప్రభుత్వం వద్దు ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందాం. నాలుగు కోట్ల ప్రజలను తాకట్టు పెట్టి ఐదు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి కేసీఆర్ రాష్ట్రాన్ని దివాళ తీయించాడని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. ధనిక రాష్ట్రం, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా దగా చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వమని సీఎల్పీ నేత ఆరోపించారు.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొలువులు రాక విద్యార్థి, నిరుద్యోగులు గడ్డాలు పెంచుకొని రోడ్ల మీద తిరుగుతుంటే వాళ్ళను ఉన్నత చదువులు చదివించిన వారి తల్లిదండ్రుల ఆశలను బిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశలు చేసింది. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది. తరుగు పేరిట క్వింటాకు 12 కిలోలు కోత విధిస్తూ రైతులను నిలువున ముంచుతుంది. బిఆర్ఎస్ పాలన 10 సంవత్సరాల కాలంలో ఇంటికి ఒక్క కొలువు రాలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అమలు కావడం లేదు. పేదలకు ఇండ్లు రావడం లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంట్లో ఇద్దరికి పింఛన్లు ఇవ్వగా ఒకరికి కోత పెట్టి ఒకరికే ఇస్తున్నారు. ప్రజల సంపదను విచ్చల విడిగా పంపిణీ చేసి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దొర చేస్తున్న దోపిడి వల్ల సాధించుకున్న తెలంగాణ లక్ష్యాలు నెరవేరడం లేదు. ఇందిరమ్మ రాజ్యం వస్తే తప్ప ప్రజల సంపద ప్రజలకు పంచబడదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తాము. రేషన్ కార్డు కలిగి ఉన్న లబ్ధిదారులందరికీ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తాం. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేస్తాం. కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తాం. ఎల్కేజీ నుంచి పీజీ వరకు నిర్బంధ విద్యను ఇంగ్లీష్ మీడియం లో అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీని రెండు లక్షల నుంచి 5 లక్షల రూపాయలకు పెంచి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటాం. ఇళ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి స్థలాలు కొనుగోలు చేసి ప్లాట్లను పంపిణీ చేస్తామని అన్నారు.

# విశాఖలో తాజా పరిణామాలపై సిపిఐ నేతల నిరసన

**విశాఖపట్నం**

విశాఖలో శాంతి భద్రతలు రోజు రోజుకూ క్షీణిస్తున్నాయంటూ సిపి ఐ ఆందోళన వ్యక్తం చేసింది.ఈ మేర కూ జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద సిపిఐ నేతలు నిరసనకు దిగారు.ఇటీవ లి కాలంలో నగరంలో అనేక అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకుంటు న్నాయని, రౌడీ షీటర్ల ఆగడాలు శృతిమించి పోవడంతో జనజీవనం తీవ్ర ఆందోళనకు లోనవుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రప్ర భుత్వం, నిఘా వర్గాల వైఫల్యం విశాఖ నగరంలో స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. గత ఆరు నెలల కాలంలోనే నగరంలో ఉషోదయ జంక్షన్ పరిసరాల్లో రెండు హత్యలు చోటుచేసుకు న్నాయని, నగర వ్యాప్తంగా నిత్యం ఇటువంటి ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన విశాఖ పార్ల మెంటు సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ కుటుంబ సభ్యుల కిడ్నాప్ ఘటన నగరంలోని శాంతి భద్రతల పరిస్థితిని మరోసారి చర్చకు పెట్టిందన్నారు. ఈలాంటి సంఘటనలు మరో సారి జరగకుండా పోలీసు శాఖ వారు పటిష్ట మైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సాయంత్రమైతే చాలు జగన్ పబ్జీ ఆడుకుంటారు

**అమరావతి :**



ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..."తండ్రిని చంపిన కేసులో శిక్ష పడిన కొడుకు తండ్రి లేని బిడ్డని క్షమాభిక్ష పెట్టండని కోరాడట. జగన్ తీరు శిక్ష పడిన కొడుకులాగే ఉంది" అంటూ వ్యాఖ్యలు చేశారు. తల్లి లేదు.. చెల్లి లేదు.. బాబాయ్ లేడు.. బీజేపీ కూడా లేదంటూ ఏదేదో కామెంట్లు చేస్తున్నారన్నారు. "నేను ముసలివాడినా..? జగనుకు నాకున్న అనుభవమంత వయస్సు లేదు. సాయంత్రమైతే చాలు జగన్ పబ్జీ ఆడుకుంటారు" అని యెద్దేవా చేశారు. 175 స్థానాలు గెలిచే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పార్టీ నేతలకు అధినేత సూచించారు. పార్టీ కార్యక్రమాల విషయంలో అలక్ష్యం వద్దన్నారు. పని చేయలేని వారుంటే ఇప్పుడే తప్పుకోవాలని.. తాము ఆల్టరేట్నేటీవ్ చూస్తామని స్పష్టం చేశారు. తాను ఇప్పుడు గట్టిగా మాట్లాటంలేదని అనుకోవద్దని.. పని చేయకుంటే గట్టిగానే యాక్షన్ తీసుకుంటానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# అవినాష్ బెయిల్ పై సుప్రీం కోర్టులో వాదనలు

**న్యూఢిల్లీ :**

వివేక హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డికి, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు అవినాష్‌కు ముందస్తు బెయిల్ ఇచ్చింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన వివేక కుమార్తె సునీత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డికి బెయిల్ ఇవ్వడం సరికాదని వాదించారు. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. అవినాష్, సీబీఐకి నోటీసులు ఇచ్చింది. సునీత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అనంతరం విచారణను జులై 3కి వాయిదా వేశారు. వివేక హత్య కేసులో అవినాష్ రెడ్డికి మే 31న తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అవినాష్ ముందస్తు బెయిల్ ఇవ్వడానికి వ్యతిరేకంగా పిటిషన్ వేసిన సునీత జూన్ 13న తానే స్వయంగా వాదనలు వినిపించారు. ఆమెకు సహకరంచేందుకు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రాను సుప్రీంకోర్టు బెంచ్ అనుమతించింది. సునీత పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం అత్యవసరం విచారణ చేపట్టాల్సిన అవసరమేముందని ప్రశ్నించింది. అవినాశ్ కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరమా లేదా విచారణకు సహకరిస్తున్నాడా లేదా అన్నది దర్యాప్తు సంస్థ వ్యవహారమని అభిప్రాయ పడింది. సుప్రీంకోర్టు సెలవుల అనంతరం పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తామని పేర్కొంది. దీనిపై కౌంటర్ వాదనలు వినిపించిన సునీత.. వివేక హత్యకేసు దర్యాప్తు ఈ నెల 30లోగా ముగించాలని సుప్రీంకోర్టే స్వయంగా చెప్పిందని గుర్తు చేశారు. ఈలోగా ఈ పిటిషన్‌పై విచారణ జరపాల్సిన అవసరం ఉందని వాదించారు. దీనికి సమాధానంగా ఇంకో ధర్మాసనం పెట్టిన డెడ్‌లైన్‌ను తాము మార్చలేమని బెంచ్ పేర్కొంది. దర్యాప్తు సంస్థకు తన వాదన వినిపించేలా అవకాశం ఇవ్వాలని సునీత అభ్యర్థించారు. అది ఆ సంస్థ ఇష్టమని అందుకే జులై 3కు విచారణ వాయిదా వేస్తున్నట్టు బెంచ్ పేర్కొంది. హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను కూడా సుప్రీంకోర్టు తప్పుపట్టిందని బెంచ్‌కు సునీత తెలియజేశారు. దీనిపై స్పందించిన బెంచ్ నోటీసులు ఇచ్చేందుకు తాము సిద్ధంగా లేమని పిటిషనర్ కోరినందున తర్వాత విచారణ జూన్ 19న చేపడతామని చెప్పింది బెంచ్. ఇవాళ విచారణ చేపట్టిన బెంచ్ అవినాష్, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. అంతరం విచారణ వాయిదా వేసింది.

## బీజేపీ నేతల అరెస్టు

**బాసర**



నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐఐటీ లో ముగ్గురు విద్యార్థినులు మొన్న ఆత్మ హత్య చేసున్నారు. ఆ సందర్భంగా ఈ రోజు ఆ కాలేజ్ దగ్గరకు వెళ్ళి కారణాలు తెలుసు కోవాలని, సహ విద్యార్థినులకు భరోసా ఇద్దామని వెళ్లిన బీజేపి మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి ని, ఇతర బీజేపి నాయకులను బలవంతంగా పోలీసులు అరెస్ట్ చేసి బాసర పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్ళారు ఇప్పుడే. పోలీస్ స్టేషన్ లో బీజేపి నేతలకు, పోలీసులకు వాగ్వాదం నడుస్తోంది. కేవలం పరామర్శించడానికి, కారణం తెలుసుకోవడానికి వెళితే అరెస్ట్ చేస్తారా అని గీతా మూర్తి పోలీసుల మీద మండి పడ్డారు

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**విజయనగరం**

శృంగవరపుకోట మండలంలోని బొడ్డవర రైల్వే స్టేషన్ సమీపం వద్ద కి రెండో నుంచి విశాఖపట్నం వైపు ఐరన్ వరుతో వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది.. ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో బొడ్డవర సమీపంలో ఉన్న క్రాసింగ్ వద్ద ఆరు భోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదం రెండో లైన్ పై చూడు చేసుకోవడంతో మొదట్లో లేని పై యధావిధిగా రైళ్ల రాకపోకలు నడిచాయి. ఈ ప్రమాదం కు మూడు కారణాలను పలువురు అనుమానిస్తున్నారు.. క్రాసింగ్ వద్ద నాణ్యతా లోపం వల్ల ట్రైన్ పట్టాలు మారే సమయంలో ఇలా జరిగి ఉండవచ్చునని.. అదేవిధంగా గూడ్స్ రైలు 20 కిలోమీటర్ల స్పీడుతో రావలసింది ఇంకా అధిక వేగంతో వచ్చిన ఇలా జరుగుతుందని.. దీంతోపాటు గూడ్స్ రైల్లో వేసిన ఐరన్ బోర్ ఒక వైపు అధికంగా వేసిన ఇలా జరుగుతుందని పలువురు అంటున్నారు.. ఈ విషయంపై రైల్వే శాఖ విచారణ చేపట్టింది.. నేటి ఉదయం కల్లా ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపింది.

## తల్లీపిల్లల ఆత్మహత్య

**సికింద్రాబాద్**



సికింద్రాబాద్ బన్సీలాల్ పేట్ డివిజన్ జి వై రెడ్డి బస్తీలో దారుణం జరిగింది. భర్త అదనపు కట్నం తెమ్మని వేధింపులు తట్టుకోలేక సౌందర్య తన ఇద్దరుకవల పిల్లలు నిత్య, నిదరష్ తో ఎనిమిదో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. ముందుగా పిల్లలను పడవేసి తరువాత తను దూకింది. తల్లి సౌందర్య తో పాటు ఇద్దరు కవల పిల్లలు నిత్య, నిదరష్ అక్కడికక్కకడే మృతి చెందారు. మృతదేహాలను పోలీసులు గాంధీ ఆస్పత్రి తరలించారరు

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

**కోరుట్ల**

శాంతి భద్రతల పరిరక్షణే తమ ధ్యేయమని నూతన బాధ్యతలు చేపట్టిన కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు 24 గంటల పాటు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలు పోలీస్ శాఖ కు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. మహిళా రక్షణ కోసం షీటీం పనిచేస్తాయని, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ లకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బీఎస్పీ సభను విజయవంతం చేయాలి

**మదనపల్లె**

అన్నమయ్య జిల్లా మదనపల్లి మిషన్ కాంపౌండులో జరగబోవు బహుజన రాజ్యాధికార సభను జయప్రదం చేయాలని బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ పిలుపునిచ్చారు. నేడు మదనపల్లె మిషన్ కాంపౌండ్ నందు జరుగుతున్న సభాస్థలి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జరగబోవు బహుజన రాజ్యాధికార సభకు బీఎస్పీ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, పరంజ్యోతి, బిఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు విచ్చేస్తున్నారని తెలియజేశారు. ప్రజలు ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## జనసేన బలోపేతానికి కృషిచేద్దాం

**జగిత్యాల**

జనసేన పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరం కృషి చేద్దామని జనసేన జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక హోటల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ త్వరలోనే జనసేన-పవనన్న ప్రజాబాట కార్యక్రమం చేపట్టి ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కార్యకర్తలతో మమేకమై పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూ పల్లెపల్లెనా జనసేన జెండా నిర్మాణ కార్యక్రమాలతో ముందుకు పోదామని పిలుపునిచ్చారు.

# "అన్నపూర్ణ ఫోటో స్టూడియో"జూలై 21న విడుదల



టైటిల్, కాన్సెప్ట్ తో పాటు లిరికల్ పాటలతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచిన "అన్నపూర్ణ ఫోటో స్టూడియో" సినిమా జూలై 21న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల తేదీని తాజాగా చిత్రబృందం ప్రకటించింది. చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన ఈ చిత్రంలో మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని బిగ్ బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు. ఈ సినిమా విడుదల తేదీ ఖరారైన సందర్భంగా నిర్మాత యష్ రంగినేని మాట్లాడుతూ...గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమ కథ ఇది. పీరియాడిక్ సినిమాగా ఆకట్టుకుంటుంది. దర్శకుడు చెందు ముద్దు ఈ చిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందించారు. 80 దశకం నేపథ్యంతో సినిమా సాగుతుంది. మా సంస్థకు మంచి పేరు తెచ్చే చిత్రమవుతుంది. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్, లిరికల్ సాంగ్స్ కు మంచి స్పందన వస్తోంది. జూలై 21న మా సినిమాను విడుదల చేస్తాం. అన్నారు.

చైతన్య రావ్, లావణ్య, మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం - ప్రిన్స్ హెన్రీ, సినిమాటోగ్రఫీ - పంకజ్ తొట్టాడ, ఎడిటర్ - డి వెంకట్ ప్రభు, పీఆర్వో - జీఎస్కే మీడియా, బ్యానర్ -బిగ్ బెన్ సినిమాస్, నిర్మాత - యష్ రంగినేని, రచన దర్శకత్వం - చెందు ముద్దు.




# కాజల్ 'భగవంత్ కేసరి' ఫస్ట్‌లుక్



గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మూవీ 'భగవంత్ కేసరి' షూటింగ్ హైదరాబాద్‌లో జరుపుకుం టోంది. ప్రధాన తారాగణంపై మేకర్స్ ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరి స్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. మేకర్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లతో వస్తూ బ్యాక్ టు బ్యాక్ ట్రీట్‌లను అందజేస్తున్నారు. టైటిల్‌ను విడుదల చేసిన అనంతరం టీజర్‌తో పాటు కీలక పాత్రలో నటిస్తున్న శ్రీలీల ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.

చిత్రంలో కథానాయికగా నటిస్తున్న కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ చీరలో హోమ్లీగా కనిపించారు. సైకాలజీ పుస్తకం చదువుతూ ఫోన్‌లో మాట్లాడుతూ, పెద్ద అద్దాలు ధరించింది చిరునవ్వుతో కనిపించడం ఆకట్టుకుంది.

ఈ చిత్రంలో అర్జున్ రాంపాల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సి రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందించగా, ఎస్ తమన్ సంగీతం సమకూరుస్తున్నారు. తమ్మి రాజు ఎడిటర్, రాజీవ్ ప్రొడక్షన్ డిజైనర్. యాక్షన్ పార్ట్‌కి వి వెంకట్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. భగవంత్ కేసరి విజయదశమి (దసరా)కి థియేటర్లలో విడుదల కానుంది.

# 'రంగబలి' సెకండ్ సింగిల్ విడుదల



యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య అవుట్-అండ్-అవుట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'. ఈ చిత్రం ద్వారా పవన్ బాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. యుక్తి తరేజా కథానాయికగా నటిస్తోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు భారీ స్పందన వచ్చింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈరోజుమేకర్స్ లవ్ స్టోరీ ఫేమ్ పవన్ సిహెచ్ స్కోర్ చేసిన సెకండ్ సింగిల్ 'కల కంటూ ఉంటే' పాటని విడుదల చేసారు. మొదటి పాట మాస్ నంబర్ అయితే, రెండవది మంత్రముగ్ధులను మెలోడీ. శౌర్య, యుక్తి మధ్య ఉన్న అందమైన బంధాన్ని ఈ పాట చూపిస్తుంది. సార్థక్ కళ్యాణి, వైష్ వోకల్స్ అద్భుతంగా ఉన్నాయి. కృష్ణకాంత్ సాహిత్యం ఆకట్టుకుంటుంది. నాగ శౌర్య, యుక్తి కెమిస్ట్రీ అందంగా వుంది. విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. దివాకర్ మణి కెమరామెన్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్ కార్తీక శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్. ఈ చిత్రాన్ని జూలై 7న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950